జాతీయ దినపత్రిక

Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక :6 పేజీలు 8 వెల : 5 మంగళవారం 30 సెప్టెంబర్ 2025











## జగన్ పాలనలో అనేక గుళ్లు ధ్వంసం

**వైఎస్ కుటుంబం హిందూవ్యతిరేక వైఖరి**

**టిటిడిపై షర్మిల వ్యాఖ్యలు దారుణం**

**మండిపడ్డ ఎపి బిజెపి చీఫ్ మాధవ్**



## లిక్కర్ కేసులో మిథున్ రెడ్డికి బెయిల్

**షరతులతో బెయిల్ ఇచ్చిన ఎసిబి కోర్టు**

**71 రోజుల తరవాత దక్కిన ఊరట**



# సరస్వతీ అలంకారంలో కనకదుర్గమ్మ

## అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన చంద్రబాబు

విజయవాడ ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా జరుగు తున్నాయి. అమ్మవారి జన్మనక్షత్రమైన మూలా నక్షత్రం కావడంతో శ్రీ సరస్వతి దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ప్రభుత్వం తరఫున సీఎం చంద్రబాబు అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. దుర్గమ్మ వారి దర్శనానికి సాధారణ భక్తులకు ప్రాధాన్యం ఇస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. భక్తుల కోసం నిర్మిస్తున్న అన్న ప్రసాద భవనం మరో ఆరు నెలలో పూర్తవుతుందని చెప్పారు. సోమవారం ఇంద్రకీలాద్రిపై శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వారి దేవాలయంలో కొలువు తీరిన శ్రీదుర్గమ్మ వారికి సీఎం చంద్రబాబు నాయుడు దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం దేవాలయం బయట సీఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ.. రూ.25 కోట్లతో 1500 మంది భక్తులు భోజనం చేసే విధంగా అన్న ప్రసాద భవనం నిర్మిస్తున్నామన్నారు. రూ. 27 కోట్లతో 3 నెలల్లో ప్రసాదం తయారీ కేంద్ర పనులు పూర్తవుతాయని పేర్కొన్నారు. అలాగే రూ.5.5 కోట్లతో ప్రధాన ఆలయం వద్ద పూజా మండపానికి సంబంధించిన నిర్మాణ పనులు చేపట్టామని చంద్రబాబు నాయుడు వివరించారు. సతీసమేతంగా ఆలయానికి చేరుకున్న ముఖ్యమంత్రికి ఆలయ అర్చకులు, అధికారులు స్వాగతం పలికారు. చినరాజగోపురం వద్ద స్థానాచార్యులు శివ ప్రసాద్‌శర్మ సీఎంకు పరివేష్టం కట్టారు.





హైదరాబాద్ “ఒక్కేసి పువ్వేసి చందమామ..” అంటూ అతివలు ఆడిపాడిన బతుకమ్మ వేడుక గిన్నిస్ బుక్‌లో చోటు సంపాదించుకుంది. గిన్నిస్ రికార్డు సాధనే లక్ష్యంగా హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా 63 అడుగుల ఎత్తు, 11 అడుగుల వెడల్పు, ఏడు టన్నుల పుష్పాలతో ఏర్పాటు చేసిన ‘భారీ బతుకమ్మ’తో పాటు.. 1,354 మంది అతివలు భారీ బతుకమ్మ చుట్టూ చేరి లయబద్ధంగా ఆడినందుకు ‘అతిపెద్ద జానపద నృత్యానికి’ రెండు గిన్నిస్ వరల్డ్ రికార్డులు దక్కాయి. దీనికి సంబంధించిన వివరాలను గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధులు వెల్లడించారు. ఆయా ధ్రువపత్రాలను మంత్రులు జూపల్లి కృష్ణారావు, సీతక్కకు అందజేశారు.

# బతుకమ్మ వైభవం



రెండు గిన్నిస్ రికార్డులు కైవసం

సరూర్‌నగర్ స్టేడియంలో ఆడిపాడిన ఆడపడుచులు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు

చిత్తూ.. చిత్తూల బొమ్మ.. గిన్నీసుకెక్కెనమ్మా..




## గత పదేళ్లలో ఆర్థిక వ్యవస్థ విధ్వంసం

**సంక్షేమం, అభివృద్ధిలో రాష్ట్రం ముందంజ**

**ప్రభుత్వంపై బిఆర్ఎస్ బురద జల్లుతూ విమర్శలు**

**మండిపడ్డ డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క**




## నగరంలో పేదలకు రూ.5కే అల్పాహారం

**రెండుచోట్ల ప్రారంభించిన మంత్రి పొన్నం**

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

# గత పదేళ్లలో ఆర్థిక వ్యవస్థ విధ్వంసం



హైదరాబాద్: బీఆర్ఎస్ పార్టీ తమపై బురద చల్లే ప్రయత్నం చేస్తోందని, కానీ రానున్న స్థానిక ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరిస్తారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మేము చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల హృదయాలకు తెలుసునని ఆయన అన్నారు. బీఆర్ఎస్ పెద్దలు 10 సంవత్సరాల్లో రాష్ట్రంలో ఆర్థిక, పాలన వ్యవస్థలను విధ్వంసం చేస్తే ప్రణాళికా ప్రకారం వాటిని సరి చేసుకుంటూ ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందని అన్నారు. రాష్ట్రంలోని రైతులు, మహిళలు, యువత కోసం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు వారి హృదయాలకు, మనసులకు బాగా తెలుసు అని ఆయన అన్నారు. సామాజిక న్యాయం కోసం రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, ఇందిరమ్మ ప్రభుత్వం బీసీల దశాబ్దాల కోరికను నెరవేర్చిందని ఆయన అన్నారు. ప్రణాళికా శాఖ ఆధ్వర్యంలో సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉపాధి సర్వే నిర్వహించి బీసీలకు 42? రిజర్వేషన్ కల్పించామన్నారు. ప్రజల కోసం నిలబడిన కాంగ్రెస్ పార్టీని కనిపించకుండా చేయాలని బీఆర్ఎస్ నాయకులు మాపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని, కుట్రపూరితంగా కోర్టులకు పంపిస్తున్నారని అన్నారు. అలాగే ఇంటికో ఉద్యోగం, దళితులకు మూడు ఎకరాల భూమి హామీలు ఇచ్చి బీఆర్ఎస్ పెద్దలు అమలు చేయలేదు అన్నారు. లక్ష రూపాయల రైతు రుణమాఫీని 10 సంవత్సరాల్లో కూడా పూర్తిగా చేయలేకపోయారని డిప్యూటీ సీఎం విమర్శించారు. లక్ష కోట్లు పెట్టి కట్టిన కాళేశ్వరం కుంగిపోయిందన్నారు. అయితే కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో 99 శాతం నెరవేర్చిందన్నారు. యువతకు గ్రూప్ 1, గ్రూప్ 2 తో పాటు ఇప్పటికే 60,000 ఉద్యోగాలు, 21 వేల కోట్ల రైతు రుణమాఫీ, తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రైతు భరోసా, 29 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు ఉచిత విద్యుత్తు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, సన్న ధాన్యం సాగు చేసే రైతులకు క్వింటాకు 500 చొప్పున బోనస్, 5 లక్షలతో ఇందిరమ్మ ఇల్లు రాష్ట్రవ్యాప్తంగా మొదటి దశలో 4.50 లక్షల ఇళ్ల నిర్మాణం ఇందుకుగాను 22,500 కోట్లు ఖర్చు చేస్తున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. రాష్ట్రంలో

1.05 కోట్ల కుటుంబాలు ఉండగా 96 లక్షల కుటుంబాలకు మనిషికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం, బహిరంగ మార్కెట్లో 56 రూపాయలు కిలో ధర పలుకుతున్న సన్నబియ్యాన్ని ఇందిరమ్మ ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తుంది అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణం, స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రతి ఏటా 20 వేల కోట్ల వడ్డీలేని రుణాలు పంపిణీ చేసి ఐదు సంవత్సరాల్లో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తున్నాం అన్నారు.

# లిక్కర్ కేసులో మిథున్ రెడ్డికి బెయిల్

విజయవాడ: లిక్కర్ కేసులో అరెస్ట్ అయ్యి.. రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ మిథున్ రెడ్డికి ఏసీబీ కోర్టు బెయిల్ ఇచ్చింది. సోమవారం ఈ కేసులో విచారణ చేసిన ఏసీబీ కోర్టు.. షరులతో బెయిల్ మంజూరు చేసింది. వారంలో రెండు రోజులు ఏసీబీ కోర్టుకు హాజరుకావాలనే కండీషన్ కింద బెయిల్ ఇస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఏపీ లిక్కర్ కేసులో అరెస్ట్ అయిన ఎంపీ మిథున్ రెడ్డి.. 71 రోజులు జైలులో ఉన్నారు. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు వేయటానికి మధ్యంతర బెయిల్ ఇచ్చింది కోర్టు. ఆ తర్వాత ఆయన మళ్లీ జైలుకు వెళ్లారు. లిక్కర్ కేసులో 2025, జూలై 19వ తేదీన విజయవాడలోని సిట్ ఆఫీసుకు విచారణ కోసం వచ్చారు. ఏడు గంటల సుదీర్ఘ విచారణ తర్వాత.. సరైన సమాధాలు చెప్పలేదని.. లిక్కర్ స్కాంలో ఎంపీ మిథున్ రెడ్డి పాత్రపై స్పష్టమైన ఆధారాలు ఉన్నాయంటూ అరెస్ట్ చేశారు అధికారులు. అక్కడి నుంచి కోర్టులో హాజరుపరిచి.. ఆ తర్వాత రిమాండ్ కింద రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు అధికారులు. పలుసార్లు బెయిల్ పిటీషన్ డిస్మస్ అయ్యింది. ఛార్జిషీటు ఇంకా దాఖలు చేయకపోవటంతో ఏసీబీ కోర్టు షరతులతో బెయిల్ ఇచ్చింది. మంగళవారం ఆయన జైలు నుంచి విడుదల అయ్యే అవకాశం ఉంది.

# ఆపరేషన్ ఆసియా కప్ అదరహో !

ఆపరేషన్ సిందూర్ అంత ఆనందం..ఆసియాకప్‌లో భారత్ విజయఢంకా మోగించడంతో దేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా మరోమారు ఆనందోత్సాహాలు వెల్లివిరిసాయి. ప్రధాన పట్టణాలు మొదలుకుని ప ల్లెల వరకు ప్రజలంతా ముఖ్యంగా క్రికెట్ అభిమానులు టీవీలకు అతుక్కుపోయి కూర్చున్నారు. చాలాకాలం తరవాత పాక్‌తో క్రికెట్ ఆడడంతో ప్రజల్లో ఎక్కడ లేని ఉత్సాహం నెలకొంది. ఆపరేషన్ సిందూర్ సమయంలోనూ పాక్‌పై దాడులు జరుగుతుంటే సైతం ప్రజలు టీవీలకు అతుక్కుపోయారు. ఎప్పటికప్పుడు

విశేషాలు తెలుసుకున్నారు. మన సైనికులు పోరాటాన్ని గురించి తెలుసుకున్నారు. విమానదాడులు జరుగుతుంటే ఆనందించారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్రస్థావరాలపై దాడులను ఆనందించారు. ఇప్పుడు మళ్లీ క్రికెట్‌లో పాక్ ప్రత్యర్థి కావడంతో అంతే ఆనందంతో మునిగిపోయారు. బ్యాటింగ్, బౌలింగ్ అంతటా మానవాళ్లు ఆధిపత్యం ప్రదర్శించడాన్ని ఎంజయ్ చేశారు. పాకిస్థాన్‌పై అదిరే విజయం సాధించి భారత్ ఆసియా కప్ విజేతగా నిలిచింది. ఉత్కంఠగా సాగిన ÷నైల్ పోరులో దాయాది జట్టుపై టీమ్ఇండియా 5 వికెట్ల తేడాతో నెగ్గింది. తొలుత బౌలర్లు విజృంభించడంతో పాక్ 19.1 ఓవర్లలో 146 పరుగులకే ఆలౌట్ అయింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన భారత్ 19.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. మ్యాచ్‌లో భారత ఆటగాళు తమదైన శైలిలో విజృంభించి పాక్‌కు చెమటలు పట్టించారు. ఈ క్రమంలో టీమ్ఇండియా ఆసియాకప్ 2025 విజేతగా నిలిచింది. దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియం వేదికగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో మన చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌పై 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఆత్మవిశ్వాసమే బ్రహ్మాస్త్రంగా చేసుకొన్న భారత క్రికెటర్లు కఠిన పరిస్థితుల్లోను పాక్‌ను సులభంగా ఓడించారు. మ్యాచ్ ప్రారంభంలో ప్రత్యర్థి ఓపెనర్ల దూకుడును మన బౌలర్లు చూసినప్పటికీ.. ఎటువంటి ఆందోళన లేకుండా ఏకాగ్రతతో వారిని కుప్పకూల్చారు. బ్యాటింగ్ సమయంలో క్రికెటర్లు మన టాప్ బ్యాటర్లు త్వరగా ఔటవడాన్ని చూశారు. అయినా ఏమాత్రం వెనకడుగు వేయకుండా తమ ఉక్కు సంకల్పంతో ప్రశాంతంగా, ఓపిగ్గా లక్ష్య ఛేదన పూర్తి చేశారు. పాకిస్థాన్‌ను ఫైనల్‌లో చిత్తు చేసిన టీమ్ఇండియా తొమ్మిదోసారి ఆసియా కప్ ఛాంపియన్‌గా నిలవడంతో దేశం మొత్తం సంబరాల్లో మునిగిపోయింది. టాస్ గెలిచిన భారత జట్టు మొదట బౌలింగ్ ఎంచుకుంది. దీంతో తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ జట్టు 19.1 ఓవర్లలో 146 పరుగులకు ఆలౌటైంది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన భారత్ 19.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 150 పరుగులు చేసింది. ఇలా ఓవరాల్‌గా తొమ్మిదోసారి ఆసియాకప్‌ను టీమ్ఇండియా కైవసం చేసుకుంది. ఏడుసార్లు వన్డే ఫార్మాట్లో, రెండుసార్లు టీ20 ఫార్మాట్లో ఈ టోర్నీలో విజయం సాధించి చరిత్ర సృష్టించింది. ఈ నేపథ్యంలో పలువురు ప్రముఖులు, మాజీలు టీమ్ఇండియాకు సోషల్ మీడియా వేదికగా తమ అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. అదే సమయంలో రాత్రి అంతటా బాణాసంచా కాల్చి ఎంజాయ్ చేశారు. టీమ్ఇండియా మాజీ క్రికెటర్ సౌరభ్ గంగూలీ 'ఎక్స్' వేదికగా భారతజట్టును అభినందించాడు. 'వెల్ డన్ ఇండియా. ఒత్తిడిలో భారత జట్టు మొదట బంతితో తర్వాత బ్యాట్‌తో రాణించింది. భారత యువ క్రికెటర్లు అద్భుతం' అని అన్నాడు. టీమ్ఇండియా మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్.. ఆసియా కప్ ఫైనల్ మ్యాచ్‌కు సంబంధించి మూడు పోస్టులు పెట్టాడు. 'వరుణ్ చక్రవర్తి, కుల్‌దీప్ యాదవ్, అక్షర్ పటేల్‌లు మ్యాచ్ విన్నర్లు. వీరు మిడిల్ ఓవర్లలో చక్కగా బౌలింగ్ చేశారు' 'పాకిస్థాన్ తన ఎనిమిది వికెట్లను భారత స్పిన్నర్లకు సమర్పించుకుంది' 'తిలక్ వర్మలో చాలా నైపుణ్యముంది. అతడి టెక్నిక్ బాగుంది. అతడు క్రీజులో చివరివరకు ఉండి.. ఫైనల్‌లో పాకిస్థాన్‌పై టీమ్ ఇండియా నెగ్గేలా చేశాడు. అతడు చాలా మెరుగయ్యాడు. నిలకడగా కూడా రాణించాడు. ఆసియా కప్ 2025ను టీమ్ఇండియా కైవసం చేసుకోవడంపై బీసీసీ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా స్పందించారు. 'ఆసియాలో ఓటమి ఎరుగని విజేత. పాకిస్థాన్‌పై 3-0తో గెలిచిన టీమ్ఇండియాకు అభినందనలు వెల్లువెత్తాయి. తిలక్‌వర్మ, కుల్‌దీప్ ఒత్తిడిలోనూ అద్భుతంగా రాణించారు.భారత జట్టు విజయంపై ఐసీసీ ఛైర్మన్ జైషా ఎక్స్‌లో తన స్పందనను తెలిపారు. 'ఆసియా కప్ 2025ను గెలుచుకున్న టీమ్ఇండియాకు అభినందనలు.

# జగన్ పాలనలో అనేక గుళ్లు ధ్వంసం



న్యూఢిల్లీ: మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి వచ్చిన తర్వాత అనేక దేవాలయాలపై దాడులు జరిగాయని ఏబీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ ఆరోపించారు. తిరుమల తిరుపతి నిధులతో గుళ్ల నిర్మాణం చేస్తే మీకేంటి ఇబ్బందని ఆయన ప్రశ్నించారు. నిధులు ఆలయాల నిర్మాణాలు, ధార్మిక సంస్థల నిర్మాణం, ధూపదీప నైవేద్యం కోసం ఉపయోగించుకుంటున్నారని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం టీటీడీలో 434 గదులు కూల్చి రూ. 600 వందల కోట్లు ఖర్చు చేశారని మండిపడ్డారు. దేవాలయాలను కించ పర్చడంలో దివంగత మాజీ సీఎం రాజశేఖర్ రెడ్డి కుటుంబం మొదటి నుంచి ఇదే వైఖరి వ్యవహరిస్తోందని కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం మీడియాతో మాట్లాడారు. జగన్ పరిపాలన జరిగిన అవినీతిపై విచారణ జరుగుతోందని ఆయన చెప్పుకొచ్చారు.అదేవిధంగా ఏపీ కాంగ్రెస్ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల రెడ్డి హిందూ మనోభావాలకు విఘాతం కలిగించే విధంగా మాట్లాడారని పీవీఎన్ మాధవ్ ఆరోపించారు. టీటీడీ నిధులతో సుమారు 5 వేల దేవాలయాలు నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటన చేశారని గుర్తు చేశారు. దేవాలయాల నిర్మాణాలు ఆర్ఎస్ఎస్ ఎజెండా అని షర్మిల వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. దేవాలయాలపై పరిజ్ఞానం లేకుండా, అవివేకంగా షర్మిల మాట్లాడారని విమర్శించారు. ఆమెకు దేవాలయాల వ్యవస్థపై ఎటువంటి అవగాహన, ఆలోచన లేదని పేర్కొన్నారు. వైఎస్ షర్మిల జీవితంలో ఎప్పుడైనా దేవాలయాలను సందర్శించారా అని మాధవ్ ప్రశ్నించారు. మత ప్రచారాలు స్వయంగా భర్తతో కలిసి చేశారని ఆరోపించారు. మత మార్పిడి చేయాలని పెద్ద ప్రయత్నం చేశారని కీలక వ్యాఖ్యలు చేశారు. టీటీడీపై షర్మిల చేసిన వ్యాఖ్యలపై సోనియాగాంధీ, రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. దివంగత మాజీ సీఎం రాజశేఖర్ రెడ్డి గతంలో ఏడుకొండలు మూడు కొండలుగా మార్చాలని జీవో ఇచ్చారని గుర్తు చేశారు. తిరుమల తిరుపతి నిధులు ఎలాంటి దుర్వినియోగం అవ్వడం లేదని స్పష్టం చేశారు. నిధులను ఆలయాల నిర్మాణాలు, ధార్మిక సంస్థల నిర్మాణం, ధూపదీప నైవేద్యం కోసం ఉపయోగించుకుంటున్నారని మాధవ్ వెల్లడించారు.

ఏపీలో కూటమి నేతృత్వంలో మంచి పాలన జరుగుతుందని మాధవ్ తెలిపారు. డీఎస్సీ అభ్యర్థులకు

నియామక పత్రాలు ఇవ్వడం మంచి పరిణామమని పేర్కొన్నారు. అందుకు కృషి చేసిన మంత్రి నారా లోకేష్‌కు అభినందనలు తెలిపారు. పెట్టుబడులకు మంచి అవకాశంగా అమరావతి ఉందని పేర్కొన్నారు. గ్రీన్ హైడ్రోజన్ పనులు నడుస్తున్నాయని వివరించారు. కొత్తగా కొన్ని పోర్టుల నిర్మాణాలు జరుగు తున్నాయని స్పష్టం చేశారు. జగన్ మళ్లీ అధికారంలోకి వస్తామంటూ.. పోలీసులను, కాంట్రాక్టులను బెదిరించడం మంచిది కాదని హెచ్చరించారు. జగన్ వైఖరి మారకపోతే వచ్చే ఎన్నికల్లో 11 సీట్లు కూడా రావని హితవు పలికారు. జగన్మోహన్ రెడ్డి వైఖరిని అన్నివర్గాల ప్రజలు ఖండించాలని పిలుపునిచ్చారు.

# సద్దుల బతుకమ్మ వేడుకలు





## పల్లెలతో సహా పట్టణాల్లో ఆనందోత్సాహం

హైదరాబాద్: సద్దులబతుకమ్మపై తెలంగాణ అంతటా గందరగోళం ఏర్పడింది. ఏ రోజు జరుపుకోవాలన్న సందిగ్ధత ఏర్పాడింది. చివరకు 9 రోజులు అయితే సోమవారం, గౌరమ్మను పంపించే వ్యవహారంతో సంబంధం లేకుండా మంగళవారం, మధ్యే మార్ంగా కొన్నిచోట్ల బుధవారం జరుపుకోవాలని నిర్ణయించారు. ఈ యేడు ఒక్కోచోట ఒక్కోరోజు సద్దుల బతుకమ్మ నిర్వహించడం గమనార్హం. మొత్తంగా తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైన బతుకమ్మ పండగ తుది అంకానికి చేరింది. సద్దుల బతుకమ్మతో బతుకమ్మ సంబరాలు ముగియనున్నాయి. గతంలో ఎప్పుడూ లేనంతగా వరదలు ముంచెత్తడడంతో హైదరాబాద్ తదిర ప్రాంతాల్లో బతుకమ్మ కళ తప్పింది. ఊరూవాడా వారం రోజులుగా బతుకమ్మ పండగ జోరుగా సాగాల్సి ఉన్నా వర్షాల భయంభయంగా ఆడపడచులు బతుకమ్మను ఆడిపాడారు. ఆడపడుచుల రాకతో గ్రామాలు కళకళలాడాల్సి ఉన్నా ఎక్కడా పెద్దగా సందడి కానరాలేదు. గతంలో సద్దుల బతుకమ్మ వేడుకలుకు పల్లెలు మొదలు పట్టణాల వరకు ముస్తాబయ్యేయి. హైదరాబాద్‌లో ప్రత్యేకంగా బతుకమ్మను నిర్వహించేవారు. సిద్దిపేట, వరగంల్ తదితర పట్టణాల్లో వేడుకలను ఘనంగా

నిర్వహిస్తారు. ప్రకృతి రమణీయకతకు బతుకమ్మ నిదర్శనం. ఆశ్వయుజ మాసం శుద్ధ పాఢ్యమి నుంచి తొమ్మిది రోజుల పాటు బతుకమ్మను వేడుకగా జరుపుకుంటారు. రంగురంగుల పూలను త్రికోణాకృతిలో పేర్చి, అలంకరించిన బతుకమ్మల చుట్టూ చప్పట్లు కొడుతూ..ఆడి, పాడతారు. అప్పుడు మహిళలు పాడే పాటలు మనసుకు హత్తుకుంటాయి. ఏరోజు ప్రత్యేకత ఆ రోజుదే. ఇలా తొమ్మిది రోజులు ఆడిన బతుకమ్మలను నీటిలో నిమజ్జనం చేసి, నైవేద్యంగా పెట్టిన ప్రసాదాన్ని ఆడపడుచులంతా పంచుకుంటారు. తొమ్మిదో రోజు వేడుకగా సద్దుల బతుకమ్మను నిర్వహించి గౌరీదేవిని సాగనంపుతారు. ఇదో రకంగా గౌరీపూజను చేయడం.. అమ్మవారికి దసరా ముందు శరన్నవరాత్రులు ఎలా జరుపుతామో తెలంగాణాలో 9రోజులపాటు బతుకమ్మ వేడుకలను అలా జరుపడం ఆనవాయితీ. ఈ 9 రోజుల్లో కూడా తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి మహిళలంతా గుమిగూడా ఆడుకోవడం...ఆడపిల్లలను ఇంటికి రప్పించి వేడుక చేయడం పెద్ద సరదా. రంగురంగుల పుష్ప సౌందర్యాల హంగులతో సింగారించుకొనే బంగరు కల్పవల్లిగా బతుకమ్మను తెలంగాణవాసులు భావిస్తారు. ఓ పళ్లెంలో గుమ్మడి ఆకులు పరచి, వాటిని పసుపు కుంకుమలతో అలంకరిస్తారు. ముందుగా గుమ్మడి పువ్వుల్ని అమర్చి- అక్కడే తంగేడు, బీర, గన్నేరు, నిత్య మల్లె, బంతి వంటి పుష్పాల్నిపేర్చి కూర్చడం కళాత్మకంగా చేస్తారు. అదే పువ్వుల దొంతరపై తమలపాకులో పసుపు గౌరమ్మను అలంకరిస్తారు. ఆ పుష్ప సముదాయాన్నే బతుకమ్మగా వ్యవహరిస్తారు. మహిళలు లయాత్మకంగా అడుగులు వేస్తూ, చుట్టూ ప్రదక్షిణ చేస్తారు. బతుకమ్మ ఆవిర్భావం, గౌరీదేవి లీలలు, సామాజిక జీవన రీతులు, కుటుంబాల అనుబంధాలు, పురాణగాథలు, ఇతిహాస ఘట్టాల్ని వారు పాటల రూపంలో ఆలపిస్తారు. పసుపుబొట్టు పేరిట తాంబూలాలు ఇచ్చి పుచ్చుకొంటారు. బతుకమ్మను పసుపు, కుంకుమలతో ఆరాధించి వివిధ రకాల పదార్థాల్ని నివేదన చేస్తారు. ఆటపాటల అనంతరం, ప్రతి నిత్యం జలాశయాల్లో నిమజ్జనం చేయడం ఈ సంప్రదాయంలో ఒక భాగం. ప్రకృతి స్వరూపిణిగా అమ్మవారిని భావించి, వివిధ పుష్పాలతో పేర్చి 'బతుకమ్మ'గా ఆరాధిస్తారు. పూలతో బతుకమ్మ ఆవిర్భవించడం, ఆటపాటలతో అలరింతగా వేడుక చేయడం, నిమజ్జనంతో అనంత ప్రకృతిలో సంలీనం కావడం అనేవి- జగన్మాత సృష్టి, స్థితి, లయాత్మక తత్వాలకు సంకేతాలుగా భావించాలి. మహాలయ అమావాస్య నుంచి మహర్నవమి వరకు సాగే ఈ ఉత్సవం తెలంగాణ సాంస్కృతిక సౌరభాల్ని వెదజల్లుతుంది. అందుకే మన జీవన విధానం, సామాజిక ఏకత్వానికి మన పండుగలు ప్రతీకలుగా నిలుస్తున్నాయి. తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైన బతుకమ్మ పండగలో ప్రకృతి ఆరాధనతో పాటు కుటుంబ కట్టుబాటు, ఆచారాలు ఇమిడి ఉన్నాయి. ఆటపాటల నేపథ్యంగా, నిత్య జీవన రీతికి అనుగుణంగా ఈ సంబరాల్ని కొనసాగించారు. తొమ్మిది రోజులూ గౌరీదేవి పుట్టింటికి తరలి వచ్చినట్లు భావిస్తారు. తమ ఇంటి ఆడబిడ్డగా బతుకమ్మను భావిస్తూ, ఆరాధన చేస్తారు. తొమ్మిదో రోజున సద్దుల బతుకమ్మకు సాగనంపు వేడుక నిర్వహించడం సద్దుల బతుకమ్మ ప్రత్యేకత.

# పార్టీ కోసం కష్టపడి పనిచేసి పార్టీ బలోపేతం చేయడానికి కృషి చేస్తా : మండల ఎస్సీ సెల్ కన్వీనర్ లింగాల నాగరాజు



**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**

పాములపాడు మండల ఎస్సీ సెల్ మండల కన్వీనర్ గా అవకాశం కల్పించినందుకు నంద్యాల పార్లమెంటు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గౌరవనీయులు పెద్దలు మాద్ర శివానందరెడ్డి సార్ గారికి గౌరవనీయులు పెద్దలు గౌరవ నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్య సార్ గారికి కృతజ్ఞులు తెలుపుకుంటూ మీరు చూపించిన అభిమానానికి కృతజ్ఞతుడ నై తెలుగుదేశం పార్టీకి కట్టుబడి పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తానని ప్రజలకు పార్టీకి వారధిలా నిలబడి సంక్షేమ పథకాల గురించి పార్టీ చేస్తున్నటువంటి అభివృద్ధి గురించి ప్రజలకు తెలియజేస్తానని నిరంతరం తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కోసం పార్టీ కోసం కష్టపడి పనిచేసి పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తారని తెలియజేసుకుంటూ ఉన్నాను ముఖ్యంగా పార్టీ పదవి రావడానికి కృషిచేసిన మా మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ గుండ్రెడ్డి రవీంద్రరెడ్డి కి తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేకంగా ధన్యవాపాములపాడు మండల ఎస్సీ సెల్ మండల కన్వీనర్ గా అవకాశం కల్పించినందుకు నంద్యాల పార్లమెంటు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గౌరవనీయులు పెద్దలు మాద్ర శివానందరెడ్డి సార్ గారికి గౌరవనీయులు పెద్దలు గౌరవ నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్య సార్ గారికి కృతజ్ఞులు తెలుపుకుంటూ మీరు చూపించిన అభిమానానికి కృతజ్ఞతుడ నై తెలుగుదేశం పార్టీకి కట్టుబడి పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తానని ప్రజలకు పార్టీకి వారధిలా నిలబడి సంక్షేమ పథకాల గురించి పార్టీ చేస్తున్నటువంటి అభివృద్ధి గురించి ప్రజలకు తెలియజేస్తానని నిరంతరం తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కోసం పార్టీ కోసం కష్టపడి పనిచేసి పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తారని తెలియజేసుకుంటూ ఉన్నాను ముఖ్యంగా పార్టీ పదవి రావడానికి కృషిచేసిన మా మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ గుండ్రెడ్డి రవీంద్రరెడ్డి కి తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది

# బద్వేలు ఎమ్మెల్యే డాక్టర్ సుధ ఎమ్మెల్సీ గోవిందరెడ్డి పరామర్శ

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేలు మున్సిపాలిటీ వైఎస్సార్సీపీ జిల్లా కార్యదర్శి, మాస్క్ కమిటీ సెక్రటరీ బాబ్జి (గౌస్ బాషా తమ్ముడు) కుటుంబానికి చెందిన, వైఎస్సార్సీపీ వీరాభిమాని అల్తాఫ్ అకాల మరణం చెందడం ఎంతో బాధాకరం.ఈ రోజు వారి స్వగృహానికి ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని వ్యక్తం చేశారు. పార్టీ తరఫున అన్ని విధాలుగా అండగా, భరోసాగా ఉంటామని కుటుంబానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నియోజకవర్గ పరిశీలకులు రెడ్డెం వెంకటసుబ్బారెడ్డి, నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కల్లూరి రమణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పుత్తా శ్రీరాములు, మాజీ ఏపీ టూరిజం డైరెక్టర్ అల్లా ప్రకాష్ , రాష్ట్ర మున్సిపాలిటీ వింగ్ కేశవరెడ్డి,పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్ బాబు, మౌలాలి, షఫీ, డి ఎ డి ఎల్ చైర్మన్ మాధవరెడ్డి, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షుడు సాయి నారాయణరెడ్డి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారులి

# స్థానిక సంస్థల ఎన్నికలు రేవంత్ రెడ్డి మాస్టర్ ప్లాన్ ఇదే.!

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



స్థానిక సంస్థల ఎన్నికలు రేవంత్ రెడ్డి మాస్టర్ ప్లాన్ ఇదేతెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలకు ఎస్ఈసి, నోటిఫికేషన్ షెడ్యూల్ రిలీజ్ చేయగా, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపుకోసం సీఎం రేవంత్ వ్యూహాత్మక ప్రణాళికలు వేస్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిన రేవంత్ సర్కార్ తాజాగా గ్రూప్-1 నియామకాలు, గ్రూప్-2 ఫలితాలు వెల్లడించాకే ఎన్నికల నోటిఫికేషన్ షెడ్యూల్ రావడం వెనుక రేవంత్ రెడ్డి మాస్టర్ ప్లాన్ ఉందనే టాక్ వినిపిస్తోంది. బిఆర్ఎస్, బిజెపి లకు చెక్ పెట్టేందుకే బీసీ రిజర్వేషన్ల అంశం కోర్టులో ఉన్నప్పటికీ ఎన్నికల నోటిఫికేషన్?కు మొగ్గు చూపారని టాక్ వినిపిస్తోంది.

# ప్రజావాణిలో సమస్యలు ఫుల్.కానీ పరిష్కారాలు నిల్...

**ఉదయం న్యూస్ వనపర్తి..**



కలెక్టర్ నెలకు లేదా రెండు నెలలకు అఖిల పక్షాలతో ప్రజా సంఘాలతో రివ్యూ పెట్టండి. అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్.ఈరోజు ప్రజావాణిలో అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులతో కలిసి వినతి పత్రం ఇచ్చిన తరువాత అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు డా" సతీష్ యాదవ్, బీ.ఎస్పీ నాయకులు గణపురం కృష్ణ, ప్రజా సంఘాల నాయకులు జి.టి శ్యామ్, కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్ మాట్లాడుతూ, ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగే ప్రజావాణిలో సమస్యలతో ప్రజలు అధిక సంఖ్యలో వస్తున్నారని కానీ సమస్యలు తిరడం లేదని అవి బుట్ట దాఖలు ఆవుతున్నాయని, కనుక దానికి పరిష్కారం కోసం కలెక్టర్ ని నెలకు గాని, రెండు నెలల గాని రివ్యూ మీటింగ్ పెట్టి దానిలో సరైనవి తప్పు అయినవి తెలుపాలని, అలాగే పరిష్కారాలు చూపాలని, అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు పేర్కొన్నారు. అలాగే జిల్లా ఆస్పత్రిలో జరిగిన అవినీతి కి సంబంధించిన బాధ్యులను అందరినీ శిక్షించాలని, కార్మికుల జీతాల పేరిట దోచిన సొమ్మును రికవరీ చేయాలని ఈ సందర్భంగా సతీష్ యాదవ్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సతీష్ యాదవ్ తో పాటు గణపురం కృష్ణ, దయానంద్ ముదిరాజ్, జిటి శ్యామ్, వెంకటేశ్వర్లు, గౌని కాడి యాదయ్య, గంధం భరత్, రామస్వామి, నాగరాజు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ యోగ ఫెడరేషన్ డైరెక్టర్ గా అవినాష్ శెట్టి



ఇంటర్నేషనల్ యోగ ఫెడరేషన్ డైరెక్టర్ గా కర్నూలు జిల్లా యోగా సంఘం అధ్యక్షుడు అవినాష్ శెట్టిని భారతదేశ నుంచి నియమిస్తూ యోగా ఫెడరేషన్ ఆఫ్ ఏషియా అధ్యక్షుడు డాక్టర్ రాధాకృష్ణ,అంతర్జాతీయ యోగా స్పోర్ట్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు ధర్మాచారి మైత్రానంద గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.

2025 నుంచి 2028 అవినాష్ శెట్టి ఈ పదవీలో కొనసాగుతారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.అవినాష్ శెట్టి నియామకం పట్ల రాష్ట్ర యోగ సంఘం చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి,కర్నూలు జిల్లా హ్యాండ్ బాల్ సంఘం కార్యదర్శి రుద్ర రెడ్డి, కర్నూలు జిల్లా యోగ సంఘం కార్యదర్శి మునిస్వామి,సభ్యులు సాయి కృష్ణ,శశిధర్,డాక్టర్ ముంతాజ్ బేగం, శ్రీనివాసులు,జిల్లా ఒలంపిక్ సంఘం నాయకులు,రాష్ట్ర యోగ సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## ఆపరేషన్ ఆసియా కప్ అదరహో !

ఆపరేషన్ సిందూర్ అంత ఆనందం..ఆసియాకప్‌లో భారత్ విజయఢంకా మోగించడంతో దేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా మరోమారు ఆనందోత్సాహాలు వెల్లివిరిసాయి. ప్రధాన పట్టణాలు మొదలుకుని ప ల్లెల వరకు ప్రజలంతా ముఖ్యంగా క్రికెట్ అభిమానులు టీవీలకు అతుక్కుపోయి కూర్చున్నారు. చాలాకాలం తరవాత పాక్‌తో క్రికెట్ ఆడడంతో ప్రజల్లో ఎక్కడ లేని ఉత్సాహం నెలకొంది. ఆపరేషన్ సిందూర్ సమయంలోనూ పాక్‌పై దాడులు జరుగుతుంటే సైతం ప్రజలు టీవీలకు అతుక్కుపోయారు. ఎప్పటికప్పుడు

విశేషాలు తెలుసుకున్నారు. మన సైనికలు పోరాటాన్ని గురించి తెలుసుకున్నారు. విమానదాడులు జరుగుతుంటే ఆనందించారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్రస్థావరాలపై దాడులను ఆనందించారు. ఇప్పుడు మళ్లీ క్రికెట్‌లో పాక్ ప్రత్యర్థి కావడంతో అంతే ఆనందంతో మునిగిపోయారు. బ్యాటింగ్, బౌలింగ్ అంతటా మానవాళ్లు ఆధిపత్యం ప్రదర్శించడాన్ని ఎంజయ్ చేశారు. పాకిస్థాన్‌పై అదిరే విజయం సాధించి భారత్ ఆసియా కప్ విజేతగా నిలిచింది. ఉత్కంఠగా సాగిన ÷నైల్ పోరులో దాయాది జట్టుపై టీమ్‌ఇండియా 5 వికెట్ల తేడాతో నెగ్గింది. తొలుత బౌలర్లు విజృంభించడంతో పాక్ 19.1 ఓవర్లలో 146 పరుగులకే ఆలౌట్ అయింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన భారత్ 19.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. మ్యాచ్‌లో భారత ఆటగాళ్లు తమదైన శైలిలో విజృంభించి పాక్‌కు చెమటలు పట్టించారు. ఈ క్రమంలో టీమ్‌ఇండియా ఆసియాకప్ 2025 విజేతగా నిలిచింది. దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియం వేదికగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో మన చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌పై 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఆత్మవిశ్వాసమే బ్రహ్మాస్త్రంగా చేసుకొన్న భారత క్రికెటర్లు కఠిన పరిస్థితుల్లోను పాక్‌ను సులభంగా ఓడించారు. మ్యాచ్ ప్రారంభంలో ప్రత్యర్థి ఓపెనర్ల దూకుడును మన బౌలర్లు చూసినప్పటికీ.. ఎటువంటి ఆందోళన లేకుండా ఏకాగ్రతతో వారిని కుప్పకూల్చారు. బ్యాటింగ్ సమయంలో క్రికెటర్లు మన టాప్ బ్యాటర్లు త్వరగా ఔటవడాన్ని చూశారు. అయినా ఏమాత్రం వెనకడుగు వేయకుండా తమ ఉక్కు సంకల్పంతో ప్రశాంతంగా, ఓపిగ్గా లక్ష్య ఛేదన పూర్తి చేశారు. పాకిస్థాన్‌ను ఫైనల్‌లో చిత్తు చేసిన టీమ్‌ఇండియా తొమ్మిదోసారి ఆసియా కప్ ఛాంపియన్‌గా నిలవడంతో దేశం మొత్తం సంబరాల్లో మునిగిపోయింది. టాస్ గెలిచిన భారత జట్టు మొదట బౌలింగ్ ఎంచుకుంది. దీంతో తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ జట్టు 19.1 ఓవర్లలో 146 పరుగులకు ఆలౌటైంది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన భారత్ 19.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 150 పరుగులు చేసింది. ఇలా ఓవరాల్‌గా తొమ్మిదోసారి ఆసియాకప్‌ను టీమ్‌ఇండియా కైవసం చేసుకుంది. ఏడుసార్లు వన్డే ఫార్మాట్లో, రెండుసార్లు టీ20 ఫార్మాట్లో ఈ టోర్నీలో విజయం సాధించి చరిత్ర సృష్టించింది. ఈ నేపథ్యంలో పలువురు ప్రముఖులు, మాజీలు టీమ్‌ఇండియాకు సోషల్ మీడియా వేదికగా తమ అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. అదే సమయంలో రాత్రి అంతటా బాణాసంచా కాల్చి ఎంజాయ్ చేశారు. టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ సౌరభ్ గంగూలీ 'ఎక్స్' వేదికగా భారతజట్టును అభినందించాడు. 'వెల్ డన్ ఇండియా. ఒత్తిడిలో భారత జట్టు మొదట బంతితో తర్వాత బ్యాట్‌తో రాణించింది. భారత యువ క్రికెటర్లు అద్భుతం' అని అన్నాడు. టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్.. ఆసియా కప్ ఫైనల్ మ్యాచ్‌కు సంబంధించి మూడు పోస్ట్‌లు పెట్టాడు. 'వరుణ్ చక్రవర్తి, కుల్‌దీప్ యాదవ్, అక్షర్ పటేల్‌లు మ్యాచ్ విన్నర్లు. వీరు మిడిల్ ఓవర్లలో చక్కగా బౌలింగ్ చేశారు' 'పాకిస్థాన్ తన ఎనిమిది వికెట్లను భారత స్పిన్నర్లకు సమర్పించుకుంది' 'తిలక్ వర్మలో చాలా నైపుణ్యముంది. అతడి టెక్నిక్ బాగుంది. అతడు క్రీజులో చివరివరకు ఉండి.. ఫైనల్‌లో పాకిస్థాన్‌పై టీమ్ ఇండియా నెగ్గేలా చేశాడు. అతడు చాలా మెరుగయ్యాడు.

నిలకడగా కూడా రాణించాడు. ఆసియా కప్ 2025ను టీమ్‌ఇండియా కైవసం చేసుకోవడంపై బీసీసీ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా స్పందించారు. 'ఆసియాలో ఓటమి ఎరుగని విజేత. పాకిస్థాన్‌పై 3-0తో గెలిచిన టీమ్‌ఇండియాకు అభినందనలు వెల్లువెత్తాయి. తిలక్‌వర్మ, కుల్‌దీప్ ఒత్తిడిలోనూ అద్భుతంగా రాణించారు.భారత జట్టు విజయంపై ఐసీసీ ఛైర్మన్ జైషా ఎక్స్‌లో తన స్పందనను తెలిపారు. 'ఆసియా కప్ 2025ను గెలుచుకున్న టీమ్‌ఇండియాకు అభినందనలు. ఇండియన్ క్రికెట్‌లో ఇది గర్వించదగ్గ క్షణం. భారతజట్టు ప్రదర్శన అత్యద్భుతం. ఈ టోర్నీలో టీమ్‌ఇండియా నిలకడగా రాణించింది. ఆటగాళ్లు, సహాయ సిబ్బందికి అభినందనలు వెల్లువెత్తాయి. టీమ్‌ఇండియా తొమ్మిదోసారి ఆసియా కప్ ఛాంపియన్‌గా నిలవడంపై ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా , కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ హర్షం వ్యక్తంచేశారు. పాక్‌పై భారత్ విజయం సాధించిన తీరుని ఆనంద్ మహీంద్రా ప్రశంసించారు. ఈక్రమంలో ఆసియా కప్‌పై కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ కీలక వ్యాఖ్యలు చేశారు. విజయాల సంబరాల్లో మునిగి అందరూ క్రికెటర్లను ప్రశంసిస్తున్నారే తప్ప.. ఎవరూ తెర వెనక కృషిని పట్టించుకోవట్లేదని విచారం వ్యక్తంచేశారు. తరచూ జట్టు కోసం నిందలు పడే కోచ్ గంభీర్, టీమ్‌ను ఎంపిక చేసిన సెలక్టర్ల ను అభినందించాలన్నారు.

# ఘనంగా బిందెసేవ

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



పట్టణంలోని కాళికామాత ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి అందులో భాగంగా 8వ రోజైనా సోమవారం బిందెసేవ నిర్వహించారు. సోమవారం మూలా నక్షత్రాన్ని పురస్కరించుకొనిఅమ్మవారిని బిందెలోకి ఆవాహన చేసుకుని విశ్వబ్రాహ్మణుల ఇంటింటికి తిరిగి పూజలు నిర్వహించారు. కాగా కాళికామాతకు ఉదయం దురుగడ్డ రామకృష్ణమాచార్యులు వెంకటరమణమ్మ, విజయలక్ష్మి దంపతులు వారి కుటుంబ సభ్యులు, ఉభయ దాతలుగా వ్యవహరించి కాళికామాతకు పూజలు నిర్వహించారు. అలాగే శిల్పి అన్నయ్యచారి కుటుంబ సభ్యులు వీరబ్రహ్మేంద్రచారి నరసింహచారి, ఉభయ దాతలుగా వ్యవహరించి అమ్మవారికి పూజలు నిర్వహించారు. సాయంత్రం నాగరాజు ఆచారి ధనలక్ష్మి దంపతులు ఉభయ దాతలుగా వ్యవహరించి అమ్మవారికి పూజలు నిర్వహించారు.కాళికాళికామాత ఆలయంలో జరుగుతున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను తిలకించేందుకు ఆళ్లగడ్డ పట్టణంతో పాటు సమీప గ్రామాల ప్రజలు కూడా తరలివస్తున్నారు సోమవారం నిర్వహించిన బిందె సేవా కార్యక్రమంలో కాళికామాత ఆలయ కమిటీ అధ్యక్షులు దురుగడ్డ రవీంద్ర ఆచారి, కమిటీ ఉపాధ్యక్షులు కృష్ణమాచారి రామాచారి రవికుమార్ ఆచారి గోపాలచారి పుల్లయ్య ఆచారి చంద్రశేఖర ఆచారి తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు

**హెూమాలను నిర్వహించి మొక్కలను తీర్చుకున్న భక్తులు.**

**భక్తుల కొరకు అన్నదాన కార్యక్రమం నిర్వహణ.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



తుగ్గలి మండల పరిధిలోని గల గిరిగెట్ల గ్రామం నందు దేవి శరన్నవరాత్రి వేడుకలలో భాగంగా 8వ రోజున శ్రీ సరస్వతి దేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.సోమవారం రోజున గిరిగెట్ల గ్రామంలోని బసవేశ్వర దేవాలయం నందు దేవీ నవరాత్రుల ఉత్సవాలను మఠం గిరిబసవరాజు స్వామి ఆధ్వర్యంలో మఠం శంకర స్వామి,మఠం సతీష్ శర్మ లు శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవికు నూతన వస్త్రాలను ధరింపజేసి,ప్రత్యేక పూలతో అలంకరించి అమ్మవారుకు కుంకుమార్చనలను నిర్వహించారు. అనంతరం అమ్మవారికి ధూప దీప నైవేద్యాలను సమర్పించి భక్తులకు శ్రీ సరస్వతి దేవి ప్రసాదాన్ని వితరణ చేశారు.అనంతరం పంచభూతాల సాక్షిగా శ్రీ సరస్వతి దేవి మంత్రోచ్ఛారణతో భక్తులకు ప్రత్యేక హెూమాలను నిర్వహించారు.అనంతరం వేద పండితులు మాట్లాడుతూ దేవీ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని,ప్రతిరోజు అమ్మవారు వివిధ రూపాలలో భక్తులకు దర్శనమిస్తున్నారని వారు తెలియజేశారు.ఆసక్తిగల భక్తులు దేవీ నవరాత్రి ఉత్సవాలలో పాలుపంచుకోవచ్చని వారు తెలియజేశారు.అమ్మవారి కృపా కటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో,మంచి పాడిపంటలతో ఆయురారోగ్యాలతో ఉండాలని హెూమాలను నిర్వహిస్తున్నట్లు అర్చకులు మఠం శంకర స్వామి,సతీష్ శర్మ లు తెలియజేశారు.సరస్వతీదేవి దర్శనార్థం విచ్చేసిన భక్తుల కొరకు సోమవారం రోజున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భక్తులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అల్లాడుపల్లె దేవస్థానం చైర్మన్గా ప్రమాణ స్వీకారం



**బ్రహ్మంగారిమఠం ప్రతినిధి**

అల్లాడుపల్లె వీరభద్ర స్వామి దేవస్థానం పాలకమండలి చైర్మన్గా ప్రమాణ స్వీకారం చేసిన పెరుగు వీర నారాయణ యాదవ్..ముఖ్యఅతిథిగా మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ,టిడిపి నాయకులు పాల్గొన్నారు..పాలకమండలి చైర్మన్గా అవకాశం కల్పించిన ఎంఎల్ఏ సుధాకర్ యాదవ్ కు పెరుగు వీరనారాయణ కృతజ్ఞతలు తెలిపారు..పాలకమండలి చైర్మన్ పెరుగు వీర నారాయణ యాదవ్ మాట్లాడుతూ..వీరభద్ర స్వామి దేవస్థానం చైర్మన్గా పవిత్రమైన బాధ్యతను అప్పగించిన ఎమ్మెల్యే గారి సూచనల మేరకు దేవస్థాన అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు.దేవస్థానానికి మౌలిక వసతులను కల్పించాల్సిన అవసరం ఉంది వాటికి కృషి చేయాల్సిందిగా కోరుతున్నానన్నారు..దేవస్థానంకు రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు వస్తారు వసతికి అవసరమైన రూములు స్నానపు గదులు వేడి నీటి సదుపాయం విద్యుత్ సదుపాయాలను కల్పించాల్సి ఉందని ఆయన అన్నారు..అన్న సత్రానికి ఎండోమెంట్ ద్వారా నిధులు అందించేలా కృషి చేయాలని కోరుతున్నానన్నారు..వీరభద్ర స్వామి గారు అంటే వీరబ్రహ్మేంద్రస్వామి వారి గురువుగారు అటువంటి దేవస్థానానికి ఎంత సేవ చేసినా తక్కువేనని ఆయన అన్నారు..నన్ను ఆశీర్వదించేందుకు మైదుకూరు నియోజకవర్గం నలుమూలల నుండి వచ్చిన అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలుతెలిపారు.

# సద్దుల బతుకమ్మ వేడుకలు

హైదరాబాద్: సద్దులబతుకమ్మపై తెలంగాణ అంతటా గందరగోళం ఏర్పడింది. ఏ రోజు జరుపుకోవాలన్న సందిగ్ధత ఏర్పాడింది. చివరకు 9 రోజులు అయితే సోమవారం, గౌరమ్మను పంపించే వ్యవహారంతో సంబంధం లేకుండా మంగళవారం, మధ్యే మార్ంగా కొన్నిచోట్ల బుధవారం జరుపుకోవాలని నిర్ణయించారు. ఈ యేడు ఒక్కోచోట ఒక్కోరోజు సద్దుల బతుకమ్మ నిర్వహించడం గమనార్హం. మొత్తంగా తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైన బతుకమ్మ పండగ తుది అంకానికి చేరింది. సద్దుల బతుకమ్మతో బతుకమ్మ సంబరాలు ముగియనున్నాయి. గతంలో ఎప్పుడూ లేనంతగా వరదలు ముంచెత్తడడంతో హైదరాబాద్ తదిర ప్రాంతాల్లో బతుకమ్మ కళ తప్పింది. ఊరూవాడా వారం రోజులుగా బతుకమ్మ పండగ జోరుగా సాగాల్సి ఉన్నా వర్షాల భయంభయంగా ఆడపడచులు బతుకమ్మను ఆడిపాడారు. ఆడపడుచుల రాకతో గ్రామాలు కళకళలాడాల్సి ఉన్నా ఎక్కడా పెద్దగా సందడి కానరాలేదు. గతంలో సద్దుల బతుకమ్మ వేడుకలుకు పల్లెలు మొదలు పట్టణాల వరకు ముస్తాబయ్యేయి. హైదరాబాద్‌లో ప్రత్యేకంగా బతుకమ్మను నిర్వహించేవారు. సిద్దిపేట, వరగంల్ తదితర పట్టణాల్లో వేడుకలను ఘనంగా

నిర్వహిస్తారు. ప్రకృతి రమణీయకతకు బతుకమ్మ నిదర్శనం. ఆశ్వయుజ మాసం శుద్ధ పాఢ్యమి నుంచి తొమ్మిది రోజుల పాటు బతుకమ్మను వేడుకగా జరుపుకుంటారు. రంగురంగుల పూలను త్రికోణాకృతిలో పేర్చి, అలంకరించిన బతుకమ్మల చుట్టూ చప్పట్లు కొడుతూ..ఆడి, పాడతారు. అప్పుడు మహిళలు పాడే పాటలు మనసుకు హత్తుకుంటాయి. ఏరోజు ప్రత్యేకత ఆ రోజుదే. ఇలా తొమ్మిది రోజులు ఆడిన బతుకమ్మలను నీటిలో నిమజ్జనం చేసి, నైవేద్యంగా పెట్టిన ప్రసాదాన్ని ఆడపడుచులంతా పంచు కుంటారు. తొమ్మిదో రోజు వేడుకగా సద్దుల బతుకమ్మను నిర్వహించి గౌరీదేవిని సాగనంపుతారు. ఇదో రకంగా గౌరీపూజను చేయడం.. అమ్మవారికి దసరా ముందు శరన్నవరాత్రులు ఎలా జరుపుతామో తెలంగాణాలో 9రోజులపాటు బతుకమ్మ వేడుకలను అలా జరుపడం ఆనవాయితీ. ఈ 9 రోజుల్లో కూడా తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి మహిళలంతా గుమిగూడా ఆడుకోవడం...ఆడపిల్లలను ఇంటికి రప్పించి వేడుక చేయడం పెద్ద సరదా. రంగురంగుల పుష్ప సౌందర్యాల హంగులతో సింగారించుకొనే బంగరు కల్పవల్లిగా బతుకమ్మను తెలంగాణవాసులు భావిస్తారు. ఓ పళ్లెంలో గుమ్మడి ఆకులు పరచి, వాటిని పసుపు కుంకుమలతో అలంకరిస్తారు. ముందుగా గుమ్మడి పువ్వుల్ని అమర్చి- అక్కడే తంగేడు, బీర, గన్నేరు, నిత్య మల్లె, బంతి వంటి పుష్పాల్నిపేర్చి కూర్చడం కళాత్మకంగా చేస్తారు. అదే పువ్వుల దొంతరపై తమలపాకులో పసుపు గౌరమ్మను అలంకరిస్తారు. ఆ పుష్ప సముదాయాన్నే బతుకమ్మగా వ్యవహరిస్తారు. మహిళలు లయాత్మకంగా అడుగులు వేస్తూ, చుట్టూ ప్రదక్షిణ చేస్తారు.

ఉదయం న్యూస్

## హాస్పిటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కన్నా

**సత్తెనపల్లి, ఉదయం న్యూస్, సెప్టెంబర్ 29 :**



సత్తెనపల్లి పట్టణంలోని ఎన్టీఆర్ కళాక్షేత్రం రోడ్డు నందు నూతనంగా ఏర్పాటుచేసిన రూట్స్ స్కిన్ అండ్ హెయిర్ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో కూటమి ప్రభుత్వంలో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ, వార్డు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేద కుటుంబంపై పెత్తందారులతో దౌర్జన్యం

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**



సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన భూమి పొలానికి సంబంధించినటువంటి రికార్డులు కలిగి ఉన్నప్పటికీ పెత్తందారులు దౌర్జన్యంగా కబ్జాకు ఆక్రమణకు గురి చేస్తున్నారని రికార్డులు అన్నీ ఉన్నప్పటికీ ఆన్లైన్ కోసం రెవెన్యూ అధికారులను ప్రాధేయపడుతున్న న్యాయం చేయడం లేదని బాధిత కుటుంబం పలువురు సంఘాల నాయకులు ప్రతినిధుల ముందు విలేకరుల ముందు మొరపెట్టుకున్నారు. వివరాల్లోకి వెళ్లితే నంద్యాల జిల్లా శిరివెళ్ల మండలం కోటపాడు గ్రామంలోని సర్వే ఈనెంబర్ 212/1 పైకి 212/2 పైకి 213 పైకి లలలో 1 ఎకరా 55 సెంట్ల సాగు భూమి ఉన్నదని జమ్ములపాటి మల్లేశ్వరిఅమే భర్త దస్తగిరి మరియు కుమారులు అన్నారు. ఈ సర్వే నెంబర్ లలో గల భూమిని డబ్బు రాజకీయ భలగం గల పెత్తందారులు కబ్జా చేసేందుకు కుట్ర పడుతూ దౌర్జన్యం చేస్తున్నారని కన్నీరు మున్నీరుగా విలపించారు. పొలం వద్దకు వస్తే కుటుంబాన్ని మొత్తం అంతం చేస్తామని బెదిరిస్తున్నట్లు వాపోయారు. కావునా రెవెన్యూ అధికారులు తన పొలాన్ని ఆన్లైన్ చేసి న్యాయం చేయాలని దౌర్జన్యపరుల ఆగడాలను పరిగట్టి తమకు తమ కుటుంబానికి ప్రాణ రక్షణ కల్పించాలని మొరపెట్టుకున్నారు.

## అవినీతి వల

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



ఆళ్లగడ్డ రహదారులు భవనాలు శాఖ డివిజన్ అసిస్టెంట్ ఇంజనీర్ గా పనిచేస్తున్న దూదేకుల దస్తగిరి ని సోమవారం జిల్లా అవినీతి నిరోధక శాఖ అధికారులు లంచం తీసుకుంటుండగా వల పని పట్టుకున్నారు. ఏసీబీ డీఎస్పీ సోమన్న మీడియాతో మాట్లాడుతూ.. ఆప్టిక్ ఫైబర్ కేబుల్ కు సంబంధించిన వర్క్ చేసుకునేందుకు గాను కాంట్రాక్టర్ నుండి ఏఈ దస్తగిరి 55 వేలు లంచం డిమాండ్ చేశారు అన్నారు. బాధితుడు రమేష్ మొదట 40000 నగదు ఇవ్వడం జరిగిందని, మరో మరో 15 వేల కోసం ఏ ఈ డిమాండ్ చేయగా లంచం ఇచ్చే ఇష్టం లేక తమకు ఫిర్యాదు చేశారన్నారు. ఈ మేరకు తాము , తమ సిబ్బంది దాడులు నిర్వహించి దస్తగిరిని రెడ్ హ్యాండెడ్గా పట్టుకొని కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ సోమన్న తెలిపారు.

## స్వరాష్ట్ర సాధనలో అలుపెరగని కృషి చేసిన నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్.

**ఉదయం న్యూస్ వనపర్తి.**



కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని ఘనంగా నిర్వహించిన జిల్లా ఎస్పీస్వాతంత్ర సమరయోధుడు, తొలి మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో కొండా లక్ష్మణ్ బాపూజీ కీలక భూమిక పోసించాడని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్., అన్నారు. శనివారం రోజు జిల్లా పోలీసుకార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్బంగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్. కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులుర్పించారు ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ. అణగారిన వర్గాల హకుల సాధన కోసం, సహకార రంగాల పటిష్టత కోసం జీవితమంతా కృషి చేసిన మహనీయులు కొండా లక్ష్మణ్ బాపూజీ మలిదశ తెలంగాణ ఉద్యమానికి తన ఇంటిని, ఆస్తులను దానం చేశారని, స్వాతంత్ర పోరాటం, నిజాం నిరంకుశ వ్యతిరేక ఉద్యమం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఐదు దశాబ్దాలుగా అలుపెరగని కృషి చేశారని, దేశసేవకు అంకితమైన వ్యక్తి కొండాలక్ష్మణ్ బాపూజీ గారు అని కొనియాడారు. కొమరంభీం జిల్లా, వాంకిడి గ్రామంలో 1915 సెప్టెంబర్ 27న జన్మించారు. 1952 ఎన్నికల్లో తొలిసారి ఆసిఫాబాద్ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన కొండా లక్ష్మణ, తర్వాత 1967, 1972లో భువనగిరి నుంచి అసెంబ్లీకి ప్రాతినిథ్యం వహించారు. 1957–60 వరకు ఉమ్మడి రాష్ట్రం డిప్యూటీ స్పీకర్గా, అనంతరం దామోదరం సంజీవయ్య క్యాబినేట్లో ఎక్సైజ్, చేనేత, చిన్నతరహా పరిశ్రమల శాఖ మంత్రిగా, బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గంలో కార్మిక, సమాచార శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. 1969 తెలంగాణ తొలి దశ ఉద్యమంలో కీలక భూమిక పోషించారు. తెలంగాణ కోసం ఉద్యమించి, ఉద్యమకారులతో ఇందిరాపార్కు వద్ద సత్యాగ్రహ దీక్ష, ఢిల్లీలో జంతర్మంతర్లో సత్యాగ్రహం చేయడం ఆయన పోరాట స్ఫూర్తికి నిదర్శనం. ప్రత్యేక రాష్ట్రం ఇవ్వకపోతే సమాంతర ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని తేల్చిచెప్పారని వారి జీవితం భవిష్యత్ తరాలకు ఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పీ, ఉమా మహేశ్వర్ రావు కార్యాలయం ఏఓ, సునందన, స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్, ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, డిసిఆర్బి ఎస్సై, తిరుపతిరెడ్డి, పోలీసు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రమైన తుగ్గలి లో వైసిపి డిజిటల్ బుక్ ఆవిష్కరణ

**క్యూఆర్ కోడ్ తో బ్రౌచర్లను విడుదల చేసిన వైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలు.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



మండల కేంద్రమైన తుగ్గలి నందు మండల వైఎస్ఆర్సిపి నాయకులు,ప్రజా ప్రతినిధులు,వైసిపి కార్యకర్తలతో కలిసి వైఎస్ఆర్సిపి డిజిటల్ బుక్ ను సోమవారం రోజున ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సీనియర్ వైసీపీ నాయకులు ఎర్రగుడి రామచంద్రా రెడ్డి,రాతన మోహన్ రెడ్డి,తుగ్గలి మోహన్ రెడ్డి,అట్లా గోపాల్ రెడ్డి,జిట్టా నగేష్ యాదవ్,శభాష్పురం హనుమంతు,జడ్పిటిసి పులికొండ నాయక్,మాజీ జెడ్పిటిసి నారాయణ నాయక్ మాజీ ఎంపిపి ఎర్ర నాగప్ప,చెన్నంపల్లి వెంకట్రామి రెడ్డి, బొందిమడుగుల ఈశ్వర్ రెడ్డి,జొన్నగిరి రఘు, ఎర్రగుడి నారాయణ రాంపురం గంగాధర్,వడ్డే వెంకటరాముడు తదితరులు మాట్లాడుతూ ఎక్కడైనా అధికారులు గానీ,ఎవరైనా రాజకీయ నాయకులు గానీ,పోలీసులు గాని వైసీపీ నాయకులు ను కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేస్తే ఈ యాప్ నందు వారి పేర్లు నమోదు చేయాలని తెలిపారు. ఇబ్బందులు గురిచేసిన అధికారులు, ఇతర పార్టీ నాయకులపై వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత చట్ట ప్రకారం వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని వారు తెలిపారు.ప్రజా ప్రభుత్వం అంటే సంక్షేమం,అభివృద్ధిని పరిగణలోకి తీసుకోవాలని,కానీ దురదృష్టవశాత్తు ఏపీలో చంద్రబాబు కక్షసాధింపు రాజకీయాలు చేస్తున్నారని అన్నారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 15 నెలలుగా అరాచక పాలన సాగుతోందని అన్నారు. వైసీపీలో ఇకపై కార్యకర్తలకే పెద్దపీట ఉంటుందని, కష్టపడి పనిచేసే కార్యకర్తలకు పార్టీ అండగా నిలుస్తుందని ఈ విషయాన్ని పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇప్పటికే స్పష్టం చేశారన్నారు.రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా మళ్లీ అధికారంలోకి వచ్చేది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీనే అని వారు ధీమా వ్యక్తం చేశారు.అధికారులు ముఖ్యమంత్రి, మంత్రులు,ఎమ్మెల్యేలు,ఎంపీల మాటలు విని ముందుకెళ్తే భవిష్యత్లో ఎక్కడ ఉన్నా అధికారులను చట్టం ముందు నిలబెడతామని, ఎవరికి అన్యాయం జరిగినా డిజిటల్ బుక్ లో నమోదు చేసి అధికారంలోకి రాగానే అందరిపై చట్టపరంగా చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ ప్రభుత్వంలో బాధితులు ఎవరైనా సరే డీబీ. డబ్ల్యూఈవైఎస్ఆర్సీపీ.కామ్ అనే వెబ్సైట్లో నమోదు చేయవచ్చని,అదే విధంగా 040-49171718 నంబర్ కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని వారు తెలియజేశారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క వైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలు సద్వినియోగం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు.

## శిరివెళ్ళలో భయం పుట్టిస్తున్న గ్రామ సింహాలు

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**



శిరివెళ్ళ: నంద్యాల జిల్లా ఆళ్ళగడ్డ నియోజకవర్గంలోని మండల కేంద్రము మేజర్ గ్రామ పంచాయతీ అయిన శిరివెళ్ళలో వీధి కుక్కల వీర విహారం చేస్తున్నాయి.ఏ కాలనీ లో చూసిన, ఏ వీధిలో చూసిన మందలు మందలుగా గుంపులు గుంపులుగా తిరుగుతున్న వీధి కుక్కలు భయాందోళనలో గ్రామ ప్రజలు.ముఖ్యంగా చిన్న పిల్లల , వృద్ధుల పరిస్థితి వర్ణనాతీతం. దసరా సెలవులు బయట ఆడుకునే పిల్లలకు పెద్ద ముప్పు.తల్లిదండ్రుల అజాగ్రత్తతో చిన్నారుల ప్రాణాలకు ప్రమాదం ఏర్పడే అవకాశం జనాలపైకి ఎగబడుతున్న వీధి కుక్కలు.మరింత పెరుగుతున్న ప్రమాదాల భయం.రోడ్లపైకి దూకి వాహనాలకు అడ్డం అవుతున్న కుక్కలు.ఎన్నో సమస్యలతో అల్లాడుతున్న గ్రామ ప్రజలకు కుక్కలతో మరో తలనొప్పిఅధికారులు కళ్ళు మూసుకుంటే ప్రజలు ఎవరిని ఆశ్రయించాలివెంటనే చర్యలు చేపట్టి వీధి కుక్కలను కట్టడి చేయాలని ప్రజల కోరుతున్నారు.

## జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చిన్నారికి సిరప్ అడిగితే ఇవ్వకుండా డబ్బులు అడిగిన సిబ్బంది.?

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



తన బిడ్డకు జ్వరం వచ్చిందని సిరప్ అడిగితే, డబ్బులు అడుగుతారా? మీరు మనుషులు కాదా మీకు జీతాలు ఇవ్వడం లేదా అంటూ తల్లి ఆవేదన.

బోరబండ ప్రభుత్వ ఆసుపత్రిలో ఘటన

మీ ఆధార్ కార్డు ఇక్కడ లేదు, మేము ఇవ్వము అంటూ మొహం చాటేసిన సిబ్బంది.

కరెంటు బిల్లు చూపించండి అంటూ సిబ్బంది దురుసు ప్రవర్తన.

## మృత్యురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి .

**ఉదయం న్యూస్ వనపర్తి.**



వనపర్తి పట్టణం 6 వ వార్డు కి చెందిన సి పి ఎం రాష్ట్ర నాయకులు పుట్ట ఆంజనేయులు భార్య కీ" శే" వరలక్ష్మి ఆకస్మికంగా మరణించడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకొని నేడు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పగడా సానుభూతి తెలియజేశారు మాజీ మంత్రి వెంటగట్టు యాదవ్, వాకిటి శ్రీధర్,, నందిమల్ల అశోక్, కంచ రవి, సూర్యవంశం గిరి, జోహేబ్ హుస్సేన్, చిట్యాల రాము, రామకృష్ణ, ఆరిఫ్, మంద రాము, అనపటి రాము, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్టీ పన్నుల తగ్గింపుపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలి

**జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి**

కర్నూలు, సెప్టెంబర్ 29:జీఎస్టీ పన్నుల తగ్గింపుపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో సూపర్ జీఎస్టీ–సూపర్ సేవింగ్స్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జీఎస్టీ పన్నుల తగ్గింపు వల్ల కలిగే లబ్ది గురించి ఇంటింటికీ వెళ్లి తెలియచేయాలన్నారు. జీఎస్టీ పన్నుల తగ్గింపు వల్ల కుటుంబానికి నెలకు దాదాపు రూ.1000 ల వరకు ప్రయోజనం కలుగుతోందన్నారు..దుకాణాల్లో పాత ఎమ్మార్పీ ధరలకే నిత్యావసర వస్తువుల అమ్ముతున్నారని వార్తలు వస్తున్న నేపథ్యంలో అలా జరుగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..డీఆర్డీఏ, మెప్మా, వ్యవసాయ శాఖ, విద్యా శాఖ తదితర శాఖల ఆధ్వర్యంలో గ్రామ, మండల, జిల్లా స్థాయిలో ర్యాలీలు, ప్రదర్శనలు, వ్యాస రచన, వక్తృత్వపు పోటీలు తదితర అవగాహనా కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టి, ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు..కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలను,వీడియో లను ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు..కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, కమర్షియల్ ట్యాక్స్ జాయింట్ కమిషనర్ నీరజ, జిల్లాఅధికారులు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ ఎం. హరిత

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఉదయం న్యూస్**



జిల్లా కలెక్టర్ గా ఎం. హరిత సోమవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా సమీకృత కార్యాలయానికి రాగా అధికారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తన ఛాంబర్ లో కలెక్టర్ ఎం. హరిత బాధ్యతలు స్వీకరించారు. అనంతరం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు పుష్పగుచ్చం అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, అధికారులు, సిబ్బంది కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఏఓ రాంరెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలకు సంక్షేమ పథకాలే మా బలం:




**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

స్థానిక ఎన్నికలకు సంక్షేమ పథకాలే మా బలం భట్టి విక్రమార్క

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయంపై ధీమా వ్యక్తం చేశారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల మనసు గెలుచుకున్నాయని తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో ఆర్థిక, పరిపాలనా వ్యవస్థలు దెబ్బతిన్నాయని విమర్శిస్తూ, వాటిని సరిచేస్తామని చెప్పారు. రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించామన్నారు. 60,000 ఉద్యోగాలు, 21 వేల కోట్ల రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్తు, బోనస్, ఇళు ,, ఉచిత బియ్యం పంపిణీ, మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం, వడ్డీలేని రుణాలు వంటి పథకాలను వివరించారు.

## అర్జీలను గడువులోపు నాణ్యతగా పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**

**కర్నూలు, సెప్టెంబర్ 29:-**

అర్జీదారుల నుండి వచ్చిన అర్జీలను గడువులోపు నాణ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు.. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.... పిజిఆర్ఎస్ లాగిన్ లో పరిష్కారం చేసిన అర్జీలను ఆడిట్ చేయాల్సి ఉందన్నారు... అర్జీల ఆడిట్ పెండింగ్ లేకుండా చూసుకోవాలన్నారు... పిజిఆర్ఎస్ లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికపుడు చూడాలని కలెక్టర్ ఆదేశించారు.సిఎంఓ గ్రీవెన్స్ కు సంబంధించి ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 9, కర్నూలు ఆర్డీఓ వద్ద 8, పత్తికొండ ఆర్డీఓ వద్ద 2, కలెక్టరేట్ ఏవో వద్ద 3, జిల్లా రిజిస్ట్రార్, డిఎంహెచ్ఓ, డిఆర్డిఏ పిడి, పంచాయతీ రాజ్, ఏపిఐఐసి జెడ్ఎం ల వద్ద ఒక్కొక్క దరఖాస్తు చొప్పున పెండింగ్ లో ఉన్న వాటిని గడువు లోపు పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.పారిశుధ్య నిర్వహణ బాగుండాలిగ్రామాల్లో, పట్టణాల్లో పారిశుధ్య కార్యక్రమాలను చేపట్టాలని, ఎక్కడైనా ఐవీఆర్ఎస్ ద్వారా పారిశుధ్య కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించలేదని ఫిర్యాదులు వస్తే సంబంధిత సచివాలయ సిబ్బంది పై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.. జడ్పీ సీఈవో, మున్సిపల్ కమిషనర్ లు ఈ అంశంపై పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పీడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కొండయ్య, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కోహెడ తహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన పంపరి చంద్రశేఖర్

**కోహెడ ప్రతినిధి, ఉదయం న్యూస్**




కోహెడ మండల తహసిల్దార్ గా పంపరి చంద్రశేఖర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన తహసిల్దార్ మహమ్మద్ సమీర్ అహ్మద్ ఖాన్ తొగుట మండలానికి బదిలీ పై వెళ్లారు. బెజ్జంకి తహసిల్దార్ గా పనిచేసిన చంద్రశేఖర్ కోహెడకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రెవెన్యూ పరిధిలో సమస్యలను పరిష్కరించి శక్తి వంచన లేకుండా సేవలందిస్తానన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం


## శ్రీ కోదండరాములు స్వామి దేవస్థానంలో శ్రీ నరసింహ అవతారం

**బద్వేలు ఉదయం ప్రతినిధి**

కడప జిల్లా బద్వేల్ పట్టణంలో శ్రీ కోదండరాముల స్వామి దేవస్థానంలో ఏడవ రోజు ఆదివారం శ్రీ నరసింహవతరము అలంకారము. రాత్రి భక్తులు భారీ స్థాయిలో వచ్చి స్వామివారి దర్శనం చేసుకొని కాయ కర్పూరం సమర్పించారు

## బద్వేల్ శ్రీ లక్ష్మి నరసింహ స్వామికి అంగరంగ వైభవంగా ప్రారంభమైన అశ్వయుజ మాసం పూజలు.

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం గోపవరం మండలం వల్లేరవారి పల్లె గ్రామం లో వెలసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు అశ్వయుజ మాసం దసరా నవరాత్రుల లో భాగంగా స్వామి అమ్మవారికి వైభవంగా అభిషేకం పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగినది, తదుపరి స్వామి అమ్మవారు ప్రత్యేక పూల అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు, వీడియో కాల్ ధ్వారా పలువురు,ప్రముఖులు సినిమా యాక్టర్ లు వీడియో కాల్ ధ్వారా దర్శించుకున్నారు తదుపరి వచ్చిన భక్తులు మాట్లాడుతూ ఆలయంలో స్వామి వారి మూల విరాట్ అలంకరణ చాలా కన్నులకు కనువిందుగా ఉంది అని స్వామి, అమ్మ వారిని చూస్తూ ఉంటే వారు మా సమస్యలను అడిగి మా సమస్యకు వారు పరిష్కారం తెలిపినట్లుగా మా మనసుకు భావం కలుగుతూ ఉంటుందని వచ్చిన భక్తులు తెలిపారు,తదుపరి అన్నదాన కైంకర్యం నిర్వహించినవారు బద్వేల్ పట్టణానికి చెందిన పెద్దిరెడ్డి. నాగమహేశ్వర్ రెడ్డి ధర్మపత్ని విజయ వీరి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు

## విశ్వబ్రాహ్మములకు సన్మానం

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



బ్రహ్మంగారిమఠం విశ్వబ్రాహ్మణ సంఘం ఆహ్వానం మేరకు విచ్చేసినటువంటి ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి కమ్మరి పార్వతమ్మ గారికి మరియు ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బ్రహ్మశ్రీ వడ్ల శ్రీనివాస్ ఆచార్య గారిని మరియు ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బ్రహ్మశ్రీ రంగాచారి గారిని మరియు కడప జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు ఏకాబత్తల జగన్మోహన్ ఆచారి గారిని సన్మానించిన జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి మఠం పూర్వపు పీఠాధిపతి వారి జైష్ట పుత్రుడు శ్రీ వెంకటాద్రి స్వాములవారు.

## బ్రహ్మంగారి మఠం లో ఉత్సవాలు

**బ్రహ్మం గారి మఠం ఉదయం ప్రతినిధి**



ఈరోజు జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వామి వారి మఠము నందు శ్రీ దేవి శరనవరాత్రులలో కలశ మహోత్సవం ఈ కలశం ఉత్సవంలో పాల్గొన్న శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి మఠం పూర్వపు మఠాధిపతులు పూజ శ్రీ వీర భోగ వసంత వెంకటేశ్వర స్వామి వారి జ్యేష్ట పుత్రుడు శ్రీ వెంకటాద్రి స్వాముల వారు మరియు వారి ధర్మపత్ని ఉమాదేవి ఈ కార్యక్రమంలో భక్తులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## RTC బస్టాండ్లకు, డిపోలకు మహార్దశ.

**ఉదయం న్యూస్ వనపర్తి.**



రాష్ట్రవ్యాప్తంగా బస్టాండ్లు, బస్ డిపోల పునరుద్ధరణ. ఆధునీకరణ, బలోపేతానికి రూ. 108 కోట్లు మంజూరు చేసిన తెలంగాణ సర్కార్.త్వరలోనే వనపర్తి డిపో, బస్టాండ్ తోపాటు పెబ్బేర్ బస్టాండ్ పునరుద్ధరణ పనులు ప్రారంభం. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మాన్యశ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర రవాణా శాఖ పొన్నం ప్రభాకర్ కి కృతజ్ఞతలు తెలియజేసిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి .తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆర్టీసీ బస్టాండ్లు, బస్ డిపోల పునరుద్ధరణ, ఆధునీకరణ కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 108 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.ఇందులో భాగంగా వనపర్తి బస్టాండు బస్ డిపో తో పాటు పెబ్బేరు బస్టాండ్ ఆధునీకరణ పునరుద్ధరణ.పేవ్ మెంట్స్ సిసి ఆవరణల ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు.త్వరలోనే ఇందుకు సంబంధించిన పనులు ప్రారంభమవుతాయని ఆయన అన్నారు.

## ఎంబీబీయస్ సీటు సాధించిన విద్యార్థినిని సన్మానించిన మాజీ మంత్రి .

**ఉదయం న్యూస్ వనపర్తి.**



వనపర్తి పట్టణం టీచర్స్ కాలనికి చెందిన సుగుర్ సురేందర్ మేస్త్రి మనుమరాలు శ్రీ లక్ష్మి ఎంబిబియస్ సీటు సాధించారు.

ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి నివాసంలో శాలువాతో సన్మానించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని అభినందించారు.

మాజీ మంత్రి వెంట గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్,, నందిమల్ల అశోక్, కంచ రవి, సూర్యవంశం గిరి, జోహేబ్ హుస్సేన్, చిట్యాల రాము, రామకృష్ణ, ఆరిఫ్, మంద రాము, అనపటి రాము, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# భారత్ బంద్ ను విజయవంతం చేద్దాం: ఐకాస

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**




వచ్చే శుక్రవారం ఆలిండియా పర్సనల్ లా బోర్డు పిలుపుమేరకు నిర్వహిస్తున్నా భారత్ బంద్ కార్యక్రమాన్నీ విజయవంతం చేద్దామని జేఏసీ నాయకుడు బీరువాల భాష పేర్కొన్నారు. ఆదివారం ఆళ్లగడ్డ పట్టణంలోని జేఏసీ కార్యాలయంలో ప్రజాసంఘాలు, కుల సంఘాలు, హక్కుల సంఘాలు, పలు సంఘాల నాయకులు మరియు సభ్యులు రాజ్యాంగ విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బోర్డుపై ప్రవేశపెట్టనున్న నల్ల చట్టాలకు వ్యతిరేకంగా సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నంద్యాల ముస్లిం జేఏసీ నాయకులు మౌలానా అబ్దుల్ రసాది ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణ భారతదేశంలోని ప్రతి పౌరుడు యొక్క బాధ్యత అని కావున కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బోర్డుపై ప్రవేశపెట్టిన నల్ల చట్టాలకు నిరసనగా వచ్చేనెల మూడవ తేదీ అనగా శుక్రవారం నాడు ఆల్ ఇండియా పర్సనల్ లా బోర్డు పిలుపుమేరకు భారత్ బంద్ నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని స్వాగతిస్తూ నంద్యాల జేఏసీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోందని అన్నారు. అలాగే ఆళ్లగడ్డ జేఏసీ నాయకులు తమ అనుబంధ సంస్థలైన రాష్ట్ర మాల మహానాడు, బీసీ సంఘం, హక్కుల సంఘాలు, కుల సంఘాలు, సామాజిక కార్యకర్తలు, పూర ప్రముఖులు తమ మద్దతు తెలియజేయాలని కోరారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి కేవలం కుల మతాల మధ్య చిచ్చులు పెడుతూ అన్నదమ్ముల వలె ఐక్యమత్యంగా ఉన్నటువంటి ప్రజల మధ్య మత విద్వేషాల ను రెచ్చగొడుతు పాలన చేస్తుందని ఆరోపించారు. వీటిని విజ్ఞులైన సెక్యులర్ వాదులు ఎప్పటికప్పుడు ఖండిస్తున్నప్పటికీ మతోన్మాద శక్తులు కొత్త కొత్త పద్ధతులతో సమస్యలను ఉత్పన్నం చేస్తున్నాయని అన్నారు. కావున శుక్రవారం నాడు నిర్వహించే భారత్ బంద్ ను ఆళ్లగడ్డ నియోజకవర్గం పరిధిలోగల అన్ని దుకాణా దారులు స్వచ్ఛందంగా తమ దుకాణాలను బంద్ చేసి భారత్ బంద్ కు సహకరించాలని కోరారు. అలాగే పలు కుల సంఘాల నాయకులు మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వంల భారతదేశంలో అన్నదమ్ములు ఉన్న ప్రజల మధ్య మతం మతం పేరుతో పెట్టే చిచ్చును చూస్తూ ఉపేక్షించేది లేదని భారత్ బంద్ కు తమ సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నట్లు సంఘాల నాయకులు పేర్కొన్నారు.

కార్యక్రమంలో అఖిలభారత రజక సంఘం నాయకుడు అమ్మడాల రమణ, బీసీ సంఘం నాయకులు వెంకట నరసయ్, మరియు వెంకటసుబ్బయ్య రాష్ట్ర మాల మహానాడు నంద్యాల జిల్లా జనరల్ సెక్రెటరీ ఎర్రమల చక్రవర్తి, ఆళ్లగడ్డ అధ్యక్షుడు బద్రి వెంకట నారాయణ మరియు ఆళ్లగడ్డ జెఏసి సభ్యులు షేక్ నూర్ భాషా, వలి, షేర్ షావలి, అబ్దుల్ ఖాదర్, మొహమ్మద్ కైఫ్ తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలి

**ఏపీఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వర్లను కలిసిన కర్నూలు జిల్లా వీఆర్ఏ కమిటీ సభ్యులు.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



రాష్ట్రంలో విధులు నిర్వహిస్తున్న వీఆర్ఏల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కర్నూలు జిల్లా వీఆర్ఏల కమిటీ సభ్యులు తెలియజేశారు.ఆదివారం రోజున విజయవాడలోని ఏపీ రెవెన్యూ భవనంలో ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ అధికారులు మరియు ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల ఉమ్మడి రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశం నందు కర్నూలు జిల్లా గ్రామ రెవెన్యూ సహాయకుల జిల్లా కమిటీ అధ్యక్షులు ఎన్ చిన్నస్వామి, ప్రధాన కార్యదర్శి టి శేఖర్ పాల్గొన్నారు. ఈ సమావేశం నందు ఏపీజేఏసీ అమరావతి మరియు ఏపీఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి 16 నెలల వస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించలేదని,గత నెల రాష్ట్ర ప్రభుత్వం గత జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో గ్రామ రెవెన్యూ సహాయకుల ప్రధాన డిమాండ్స్ అయినటువంటి జీతాలను 21000 పెంచాలని,వీఆర్ఏ నుండి ఓఎస్,నైట్ వాచ్మెన్ రికార్డ్ అసిస్టెంట్,చైన్ మెన్ ప్రమోషన్స్ సంబంధించిన ప్రమోషన్ కోట 20% నుండి 70% పెంచాలని, అదేవిధంగా వీఆర్ఏ నుండి వీఆర్వో ప్రమోషన్ కోట 30% నుంచి 70% పెంచి, అర్హత కలిగిన వీఆర్ఏలకి ప్రమోషన్స్ ఇవ్వాలని,నామిని వీఆర్ఏలను రెగ్యులర్ గా గుర్తించాలని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లినట్లు వారు తెలియజేశారు.మా యొక్క

డిమాండ్స్ వచ్చే జాయింట్ కౌన్సిల్ సమావేశం లోపు మూడు నెలల సమయం ఇవ్వడం జరిగింది.ఈ సమయంలో మన యొక్క ప్రధాన డిమాండ్స్ నెరవేర్చాలని లేనియెడల రాష్ట్ర ప్రభుత్వంపై ఏపీఆర్ఎస్ అనుబంధంగా గ్రామ రెవెన్యూ సహాయకులు మరియు గ్రామ రెవెన్యూ అధికారుల ఉమ్మడి కార్యాచరణ ను రూపొందించుకొని ఉద్యమాలకు సిద్ధం అవుతామని రాష్ట్ర ప్రభుత్వాని బొప్పరాజు వెంకటేశ్వర్లు హెచ్చరించారని వారు తెలియజేశారు.

# నూతన రేషన్ స్మార్ట్ కార్డులు పంపిణీ

**స్మార్ట్ కార్డులను పంపిణీ చేసిన అధికారులు,ప్రజాప్రతినిధులు.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



తుగ్గలి మండల పరిధిలోని రాంపల్లి,ఎ రామకొండ, జొన్నగిరి,పగిడిరాయి తదితర గ్రామాలలో పత్తికొండ నియోజకవర్గ శాసనసభ్యులు కేయి.శ్యామ్ కుమార్ ఆదేశాల మేరకు అధికారులు,ప్రజా ప్రతినిధులు,కూటమి సోమవారం రోజున లబ్ధిదారులకు నూతన రేషన్ స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు.రాంపల్లి గ్రామం నందు సర్పంచ్ మనీంద్ర, మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు,మాజీ ఎంపీటీసీ శ్రీనివాసులు, టిడిపి నాయకులు,సచివాలయ ఉద్యోగుల ఆధ్వర్యంలో లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు. జొన్నగిరి గ్రామంలో సర్పంచ్ ఓబులేసు, టిడిపి నాయకులు బాలన్న,సంఘాల కృష్ణ,హొటల్ మల్లి తదితరుల ఆధ్వర్యంలో టిడిపి నాయకులు లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు.రామకొండ గ్రామం నందు సర్పంచ్ హారిక,సర్పంచ్ గౌరవ సలహాదారుడు పాటిల్ సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మసాలా శీను,డాక్టర్ చంద్ర,జనసేన పార్టీ నాయకులు రాజేష్ లు లబ్ధిదారులకు రేషన్ స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు.అదేవిధంగా పగిడిరాయి గ్రామంలో టిడిపి నాయకులు ఈశ్వర్ రెడ్డి,ఎద్దులదొడ్డి శీను,డీలర్ సుంకన్న,మాజీ ఎంపిటిసి వెంకటరాముడు లు లబ్ధిదారులకు రేషన్ స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలకు రేషన్ సరుకులు తీసుకునే తరుణంలో రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజలకు నిత్యావసర సరుకులను రేషన్ షాప్ లలో తీసుకునేందుకు స్మార్ట్ కార్డు అందుబాటులో ఉండేందుకు స్మార్ట్ రేషన్ కార్డులను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలియజేశారు.అదే విధంగా పాత రేషన్ కార్డులో ఉన్న సభ్యులు డిటైల్స్ మొత్తం స్మార్ట్ కార్డు లోనే ఉంటాయని,స్మార్ట్ కార్డుల విషయంలో ప్రజలు ఎటువంటి సందేహాలు ఉండకూడదని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు,కార్యకర్తలు,డీలర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అనంతపురం కార్పొరేషన్లో వాటర్ పిట్టర్ పై పెట్టిన అక్రమ కేసును ఉపసంహరించుకోవాలి.

## గుంటూరు కార్పొరేషన్ లో మహిళా కార్మికురాలిపై అసభ్యంగా ప్రవర్తించిన కార్పొరేటర్ పై చర్యలు చేపట్టాలి.

**బద్వేలు ఉదయం ప్రతినిధి**




2అనంతపురం, గుంటూరు నగరపాలక సంస్థలలో కార్మికుల పైన జరిగిన సంఘటనలను నిరసిస్తూ ఏ.పి మున్సిపల్ వర్కర్స్ ఏ ఎంప్లాయిస్ ఫెడరేషన్( సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం బద్వేలు మున్సిపల్ వర్కర్స్ఏ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ సర్కిల్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు కె. నాగేంద్రబాబు మాట్లాడుతూ అనంతపురం నగరపాలక సంస్థలో ఇంజనీరింగ్ విభాగం, వాటర్ సెక్షన్ లో పిట్టర్ గా విధులు నిర్వహిస్తున్న గౌరీ శంకర్ పైన లేనిపోని నిందలు మోపి అతని విధుల నుండి తొలగించాలని కుట్ర చేస్తున్న ఇంజనీరింగ్ అధికారుల తీరు సరైంది కాదని, గౌరీ శంకర్ కార్మికుల పక్షాన నిరంతరం గళం విప్పుతూ కార్మికుల సమస్యలను నిరంతరం నిరసనల రూపంలో ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడమే అతను చేస్తున్న పెద్ద నేరంగా అధికారులు భావిస్తున్నారని, అధికారులు చేసిన తప్పులకు కార్మికుని బాధ్యున్ని చేసి, అక్రమ కేసు బనాయించడం సరైనది కాదని, కిందిస్థాయి ఉద్యోగి ఏవైనా పొరపాట్లు చేస్తే పై అధికారులు పరిపాలనాపరంగా తీసుకోవాల్సిన చర్యలు తీసుకోకుండా కార్మికులపై కక్ష పూర్విత ధోరణిలో పోలీసు కేసు నమోదు చేయించడం అనైతిక చర్యని అధికారులు ఇలాంటి చర్యలకు పాల్పడడం తగదని హితవు పలికారు. అలాగే సెప్టెంబర్ 25వ తేదీ నాడు గుంటూరు తూర్పు నియోజకవర్గం, గుంటూరు నగరపాలక సంస్థ 13వ డివిజన్లో పనిచేస్తున్న మహిళ పారిశుద్ధ్య కార్మికురాలు దేవర పద్మపై సదరు డివిజన్ జనసేన పార్టీకి చెందిన కార్పొరేటర్ సంకూరి శ్రీనివాసరావు దాడి చేయడమే కాకుండా అసభ్యకరమైన పదజాలంతో దుర్భాషలాడిన కార్పొరేటర్ ని పదవి నుండి బర్తరఫ్ చేసి, దళిత మహిళా కార్మికురాలిపై కులం పేరుతో దూషించినందుకు అతనిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికురాలిపై దాడి చేసిన జనసేన కార్పొరేటర్ ను జనసేన పార్టీ నుంచి బహిష్కరించి పార్టీ సభ్యత్వం రద్దు చేయాలని పార్టీ వ్యవస్థాపకులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను కోరుతూ మహిళా కార్మికులపై ఇలాంటి ఘటనలను పునరావతం కాకుండా మున్సిపల్ పరిపాలన శాఖ ప్రతిష్టమైన చర్యలు చేపట్టాలని పై రెండు సంఘటనలపై నిజ నిర్ధారణ కమిటీని నియమించి పూర్తిస్థాయిలో విచారించి బాధిత కార్మికులకు కూటమి ప్రభుత్వం న్యాయం చేయాలని లేని పక్షంలో బాధిత కార్మికుల కు న్యాయం జరిగే వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోనలు నిర్వహించవలసి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు పులి శ్యామ్ ప్రవీణ్,కార్యనిర్వాహక అధ్యక్షుడు దియ్యాల హరి,ఉపాధ్యక్షులు గంటా శ్రీనివాసులు,కార్యదర్శి నేలటూరి పాలయ్య, కోశాధికారి కాలువ శివకుమార్, కార్మికులు తేళ్ల రామూర్తి,దియ్యాల వాసు,గంటా ఓబులమ్మ,దియ్యాల మరియమ్మ పాల్గొన్నారు.

## స్థానిక పోరుకు మోగిన నగారా ఎన్నికల షెడ్యూల్ విడుదల

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



రాష్ట్రంలో స్థానిక ఎన్నికలకు నగారా మోగింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం సోమవారం ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది. హైదరాబాద్ లోని ఏసీ గార్డ్స్ నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర ఎన్నికల అధికారి మాట్లాడుతూ. అక్టోబర్ 9న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేస్తామని తెలిపారు. 31 జిల్లాల్లో 565 మండలాల్లో 5749 ఎంపీటీసీ, 656 జెడ్పీటీసీ స్థానలకు ఎన్నికలు నిర్వహిస్తామని అన్నారు.

## సోమవారం నుంచే అమలులోకి ఎన్నికల కోడ్!

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



సోమవారం నుంచే అమలులోకి ఎన్నికల కోడ్తెలంగాణ: ఎలక్షన్ కోడ్ సోమవారం నుంచే అమల్లోకి వస్తుందని అని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలతో చర్చలు జరిపామని, 565 మండలాల్లో ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఎన్నికల ప్రక్రియ 15 రోజుల్లో పూర్తి చేస్తామని అన్నారు. ఇప్పటికే అన్ని మండలాలు, జిల్లాల్లో రిజర్వేషన్ల ఖరారు అయిపోయాయని పేర్కొన్నారు.

## సీఎం సహాయ నిధి లక్షల చెక్కుల పంపిణీ

పంపిణీ చేసిన ఎమ్మెల్యే అరవింద బాబు

నరసరావుపేట, ఉదయం న్యూస్, సెప్టెంబర్ 29 :



నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో సీఎం సహాయ నిధి కింద 17 మంది లబ్ధిదారులకు రూ.18 లక్షల 98 వేల 418 రూపాయల విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఉమ్మడి కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత 16 నెలల్లో నరసరావుపేట నియోజకవర్గంలో అత్యధిక సంఖ్యలో సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసినట్లు ఆయన వెల్లడించారు. వైద్య ఖర్చులు భరించలేని అనేక మంది పేదలకు ఈ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందించామని, ఈ కార్యక్రమం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలు ఆడబిడ్డలకు సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు:

జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, ప్రత్యేక ఆడబిడ్డలకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు శుభాకాంక్షలు తెలిపారు. తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ పూల పండుగను మహిళలు ఆనందోత్సాహాల నడుమ జరుపుకొని, చివరి రోజు సద్దుల బతుకమ్మతో ముగిసే బతుకమ్మ సాంస్కృతిక సంప్రదాయం తెలంగాణకు ప్రత్యేకమని చెప్పారు.కష్టాలన్నీ తొలగి, ప్రతి ఇల్లూ సుఖసంతోషాలతో నిండేలా, ప్రకృతిమాత బతుకమ్మ దీవెనలు అందించాలని.. జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు ప్రార్థించారు.

## నరసరావుపేట షాలేంనగర్ లో శానిటేషన్ డ్రైవ్



శానిటేషన్ డ్రైవ్ పాల్గొన్న ఎమ్మెల్యే అరవింద బాబు

నరసరావుపేట, ఉదయం న్యూస్, సెప్టెంబర్ 29 :

నరసరావుపేట పట్టణంలోని 12వ వార్డు షాలేంనగర్లో మున్సిపాలిటీ సిబ్బంది మరియు శానిటేషన్ వర్కర్లు స్వచ్ఛతా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శానిటేషన్ డ్రైవ్లో నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిథిగా పాల్గొని, స్వచ్ఛ భారత్ మిషన్ లక్ష్యాలను సాకారం చేసే దిశగా కృషి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు శానిటేషన్ సిబ్బందితో కలిసి షాలేంనగర్ పరిసరాలను శుభ్రం చేశారు. రోడ్లు, డ్రైనేజీలు, మరియు బహిరంగ ప్రదేశాలలో చెత్తను తొలగించి, పరిసరాలను పరిశుభ్రంగా మార్చడంలో స్వయంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "స్వచ్ఛత అనేది ప్రతి ఒక్కరి బాధ్యత. మన పట్టణాన్ని శుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉంచడానికి మనమంతా కలిసి పనిచేయాలి. శానిటేషన్ వర్కర్లు చేస్తున్న కృషిని గౌరవించాలి" అని అన్నారు.
మున్సిపాలిటీ సిబ్బంది మరియు శానిటేషన్ వర్కర్లు ఈ కార్యక్రమంలో అత్యంత ఉత్సాహంతో పాల్గొన్నారు. స్థానిక ప్రజలు కూడా ఈ డ్రైవ్ను సమర్థించారు మరియు కొందరు స్వచ్ఛందంగా శుభ్రత కార్యక్రమంలో భాగమయ్యారు. ఈ కార్యక్రమం ద్వారా షాలేంనగర్ ప్రాంతం పరిశుభ్రంగా మారడమే కాకుండా, స్థానికుల్లో స్వచ్ఛతపై అవగాహన కల్పించడంలోనూ విజయవంతమైంది. ఈ శానిటేషన్ డ్రైవ్ నరసరావుపేట పట్టణంలో స్వచ్ఛ భారత్ మిషన్ లక్ష్యాలను మరింత బలోపేతం చేసే దిశగా ఒక ముఖ్యమైన అడుగుగా నిలిచింది. ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులోనూ కొనసాగించాలని, ప్రజల సహకారంతో పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కూటమి నేతలు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రగతి కూటమి ప్రభుత్వ ధ్యేయం

రాయచోటి ,సెప్టెంబర్ 29: (ఉదయం ప్రతినిధి)



రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలుతోపాటు రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం లో మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి పలు మండలాలలో పర్యటించారు .ప్రజలను నేరుగా కలుసుకొని వారి వద్ద నుండి సమస్యలను సావధానంగా విని ఆ సమస్యలను పరిష్కారం అక్కడికక్కడే చేశారు. నియోజకవర్గంలోని చిన్నమండెం మండలంలోని భోగి రెడ్డి వాండ్ల పల్లెలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు చెప్పిన అన్ని హామీలన్నింటినీ నెరవేర్చిందన్నారు. చెప్పనివి హామీలను కూడా అమలు చేస్తూ ప్రజా సంక్షేమం చేస్తున్నామన్నారు .దేశంలో ఎక్కడా లేని విధంగా ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా అత్యధికంగా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే వృద్ధాప్య, వికలాంగుల వితంతు పెన్షన్లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి నెల ఒకటవ తేదీనే అర్హులకు పింఛన్ వారి ముంగిళ్ళకే అధికారులు వచ్చి పింఛన్లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. శ్రీ శక్తి పథకం రాష్ట్రంలో చైతన్యవంతంగా అమలవుతోందన్నారు. మహిళలు శ్రీ శక్తి పథకం పట్ల చాలా సంతోషకరంగా ఉన్నారని వివరించారు. ప్రాజెక్టులు, రోడ్లు లతోపాటు గ్రామాలలో కనీస వసతులు అన్నింటిని కల్పిస్తున్నామని చెప్పారు .ముఖ్యంగా హంద్రీనీవా కాలువను త్వరలోనే పూర్తి చేసి రాయచోటి నియోజకవర్గం లో నీళ్లను పారిస్తామని స్పష్టం చేశారు .ఈ హంద్రీనీవా నీళ్లతో నియోజకవర్గంలో నీటి ఎద్దడి లేకుండా చేస్తామని హామీ ఇచ్చారుమండలంలోని బోరెడ్డిగారిపల్లి గ్రామంలో రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాల నుండి వచ్చిన ప్రజలు అధికారుల నుంచి వినతిపత్రాలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి తక్షణమే పలువురు అధికారులను ఆదేశించారు. పలు సమస్యలకు ప్రత్యక్షంగా పరిష్కారాన్ని అందించిన మంత్రి గారు ప్రజల్లో విశేష విశ్వాసాన్ని నెలకొల్పారు. ప్రజలకు దగ్గరగా ఉంటూ పరిష్కారమే ప్రధానంగా...ప్రతి సమస్యకు తక్షణ స్పందన, పరిష్కారమే లక్ష్యం చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు..ఈ సందర్భంగా మంత్రి పలువురు నాయకులు దుశలవలతో పుష్పగుచాలతో ఘనంగా సన్మానించారు.రాయచోటి పట్టణంలోనే మంత్రి క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజలకు అందుబాటులో ఉండి, వారిని ప్రత్యక్షంగా కలుసుకున్నారు. మంత్రిని కలిసేందుకు భారీ సంఖ్యలో ప్రజలు క్యాంప్ కార్యాలయానికి హాజరై తమ సమస్యలను విన్నవించారు.
ప్రతి ఒక్కరి సమస్యను ఓపికతో విన్న మంత్రి గారు, వాటి పరిష్కారానికి తగిన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ప్రజల్లో విశ్వాసం కలిగేలా, సానుకూల రాజకీయానికి ప్రతిబింబంగా ఈ కార్యక్రమం నిలిచింది.. ఈ సందర్భంగా పలువురు మంత్రిని శాలువులతో సత్కరించి పుష్పగుచ్చాలు అందించారు పుష్పగుచ్చంతో ఘనంగా సన్మానించారు.అనంతరంపట్టణంలోనే మంత్రి క్యాంప్ కార్యాలయం నందు రాజంపేట నియోజకవర్గం ఒంటిమిట్ట మండల జడ్పిటిసి అద్దులూరి ముద్దుకృష్ణారెడ్డి మరియు మండల టిడిపి ఇన్చార్జి %డ% నాయకులు కార్యకర్తలు రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి దుశాలవ గజమాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా మండలంలోని పలు సమస్యలను మంత్రిదృష్టికి తీసుకువచ్చారు. త్వరలోనే సమస్యలకు సంబంధించిన శాశ్వత పరిష్కారాలు చూస్తానని వారికి హామీ ఇచ్చారు...చిన్నమండెం కస్పా నందు మైనార్టీ టిడిపి కార్యకర్తలు మహమ్మద్ ఖాన్ మరియు కాసింఖాన్ లు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని ఇవాళ వారి ఇంటి దగ్గరకి పరామర్శించి వారి కుటుంబానికి రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ధైర్యం చెప్పారు.మంత్రి

రాంప్రసాద్ రెడ్డికి స్వాగతం పలుకుతున్న చిన్నమండెం మండల ప్రజలు

## కూటమి నాయకులు చేసే అరాచకాలకు ధీటుగా - అధికారం వచ్చాక డిజిటల్ బుక్ ఒక్క బ్రహ్మాస్ ఆయుధం:-టీ.నాగరాజు(వైసిపి మండల కన్వీనర్), సయ్యద్.ముర్తుజాఅలి(మండల కో ఆప్టెడ్ మెంబర్)

ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి



మండల కేంద్రమైన పాములపాడులో వైయస్ఆర్సీపీ మండల కన్వీనర్ తెలుగు.నాగరాజు, మండల కో ఆప్టెడ్ మెంబర్-సయ్యద్.ముర్తుజాఅలి, చెలిమిల్ల గ్రామ సర్పంచ్ చంద్రారెడ్డి ల ఆధ్వర్యంలో అందరు నాయకులు, కార్యకర్తలతో కలిసి డిజిటల్ బుక్ యాప్ ఒక బ్రహ్మాస్ ఆయుధం అని స్కానర్ పోస్టర్లను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ తెలుగు నాగరాజు, మండల కో ఆప్టెడ్ మెంబర్-సయ్యద్.ముర్తుజాఅలీ, చెలిమిళ్ళ గ్రామ సర్పంచ్ చంద్రారెడ్డి లు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేసే అరాచకాల వలన వైస్సార్సీపీ ముఖ్య నాయకులపై మరియు కార్యకర్తల మీద పెట్టె తప్పుడు కేసులు, దాడులు ఈ డిజిటల్ బుక్ లో సేవ్ అవుతాయని కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది. ప్రతిఒక్క కార్యకర్త ఈ డిజిటల్ బుక్ యాప్ ని డౌన్లోడ్ చేసుకోవాలని, అది అందరికీ రక్షణగా నిలుస్తుందన్నారు. కూటమి నాయకులు చేసే తాటాకు చప్పుళ్లకు బయపడేది లేదని అందరికి అండగ నిలుస్తామని కార్యకర్తలలో అత్మ విశ్వాసం, ధైర్యాన్ని నింపడం జరిగిందన్నారు.
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి వైసీపీ నేతలపై, కార్యకర్తలపై జరుగుతున్న అన్యాయాలు, దౌర్జన్యాలు, మర్డర్లు, కక్షపూరిత చర్యలను అన్నింటిని రిజిస్టర్ చేసేందుకు రూపొందించిన డిజిటల్ బుక్ కోసం క్యూఆర్ కోడ్ ద్వార స్కాన్ చేసి అప్లోడ్ చేయాలని కోరుతూ సోమవారం స్థానిక కార్యాలయంలో డిజిటల్ బుక్ లో నమోదు కొరకు రూపొందించిన క్యూఆర్ కోడ్ పోస్టర్లను వైసీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆవిష్కరించడం జరిగిందన్నారు.
కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని పక్కన పెట్టి వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలపై దౌర్జన్యాలు, మర్డర్లు, కక్షసాధింపు చర్యలు, ఆస్తుల విధ్వంసం, ఆక్రమణలు, ఇలా అనేక అన్యాయాలకు తెరతీసిందని అన్నారు. ఇటువంటి చర్యలను కాలం మరచిపోవచ్చని, జరిగిన అన్యాయాలను, అక్రమాలను మరచి పోకుండా బద్రపరిచేందుకు వైఎస్సార్సీపీ అధినేత %డ% మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి డిజిటల్ బుక్ ను రూపొందించడం జరిగిందని, ఇవ్వబడిన క్యూర్ కోడ్ ను స్కాన్ చేసి అందులో జరిగిన అన్యాయాలను రిజిస్టర్ చేయాలని కోరడం జరిగిందన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన కాలంలో అధికారులు అన్యాయంగా వివిధ శాఖల్లో పనిచేస్తున్న చిన్న,చిన్న ఉద్యోగులను తొలగించడం జరుగుతుందని, ఇటువంటి వారు భవిష్యత్తులో జవాబు చెప్పకతప్పదని, మూల్యం చెల్లించక తప్పదని, వడ్డీతో సహా బదులు ఇవ్వాల్సి వస్తుందన్నారు.
ఈ కార్యక్రమంలోచెలిమిల్ల గ్రామ సర్పంచ్- చంద్రా రెడ్డి, వైసీపీ రైతు విభాగం అధ్యక్షుడు లింగాల అంబయ్య, జబ్బార్, పుల్లయ్య, శివలింగం, జంషీర్ భాష, ఇంతియాజ్, ఇబ్రాహీం, సురేష్, దరగయ్య, స్వామిదాసు, ఓబన్న, ఓబులారెడ్డి, చలమరెడ్డి, కృష్ణా రెడ్డి, రఘురామిరెడ్డి, బండి వెంకటేశ్వర్లు, నరసింహులు, చరణ్, కమలాకర్, యుగంధర్ రెడ్డి, బానుముక్కల గ్రామ మాజీ సర్పంచ్- జె.బాలు నాయక్, ప్రభాకర్, లింగ స్వామి, కృపాకర్, రఘురాం రెడ్డి, శేషులు, తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.

## నరసరావుపేటలో రామచంద్ర బ్రదర్స్ మెగా ఫర్నిచర్ షోరూం నూతన బ్రాంచ్ ప్రారంభం

ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన ఎమ్మెల్యే అరవింద్ బాబు

నరసరావుపేట, ఉదయం న్యూస్, సెప్టెంబర్ 29 :



నరసరావుపేట పట్టణంలో రామచంద్ర బ్రదర్స్ మెగా ఫర్నిచర్ షోరూం నూతన బ్రాంచ్ను సోమవారం ఘనంగా ప్రారంభించారు. పల్నాడు రోడ్ లో ఈ మెగా షోరూమ్ను నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిథిగా పాల్గొని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ మరో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ "రామచంద్ర బ్రదర్స్ మెగా ఫర్నిచర్ షోరూం ఆంధ్రప్రదేశ్లోని ప్రముఖ ఫర్నిచర్ చైన్గా గుర్తింపు పొందింది. 2005లో స్థాపించబడిన ఈ కంపెనీ, గుంటూరు, విజయవాడ, రాజమండ్రి, కాకినాడ వంటి నగరాల్లో 7 బ్రాంచ్లతో ప్రస్తుతం విస్తరిస్తోంది. నూతనంగా నరసరావుపేటలో బ్రాంచ్ ప్రారంభించారు. ఇక్కడి యూనిక్ డిజైన్లు, లగ్జరీ వుడెన్ ఫర్నిచర్, స్టైలిష్ సోఫాలు, డైనింగ్ సెట్లు కస్టమర్లను ఆకట్టుకుంటున్నాయి" అని పేర్కొన్నారు. రామచంద్ర బ్రదర్స్ మెగా ఫర్నిచర్ షోరూం తమ స్వంత తయారీలు మరియు ఇంపోర్టెడ్ ప్రొడక్టులతో ప్రసిద్ధి చెందింది. ఈ షోరూమ్లో బెడ్రూమ్ సెట్లు, లివింగ్ రూమ్ ఫర్నిచర్, కిచెన్ యూనిట్లు, డిజైనర్ చెయిర్లు వంటివి అందుబాటులో ఉన్నాయి. (%జవీ×%) ఇ ఎం ఐ ఆప్షన్లు, హోమ్ డెలివరీ, అఫ్టర్ సేల్స్ సర్వీస్లతో కస్టమర్ల సంతృప్తికి ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ కొత్త బ్రాంచ్తో నరసరావుపేట ప్రాంత ప్రజలకు సౌకర్యవంతమైన షాపింగ్ అనుభవం అందుతుందని ఎమ్మెల్యే అరవింద్ బాబు చెప్పారు.ప్రారంభోత్సవంలో కంపెనీ డైరెక్టర్లు, స్థానిక వ్యాపారవేత్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. దసరా పండుగ సందర్భంగా స్పెషల్ డిస్కౌంట్లు, ఆఫర్లు ప్రకటించారు

## తెలుగు గంగ ఆయకట్టు రైతు కోసం జరిగే రైతు సేవాసమితి గ్రామ బాటలో భాగస్వాములవండి ,

బ్రహ్మంగారి మఠం ఉదయం ప్రతినిధి




కడప జిల్లాలో 1.67 వేల సాగునీటి ఆయకట్టు ఉన్న తెలుగు గంగ ప్రాజెక్టు %ంతీ 1,ంతీ% 2, బ్రహ్మం సాగర్ లలో 2004వ సంవత్సరం నుండి ప్రాజెక్టులనిండా నీరు ఉంటున్న ఆయకట్టు రైతుకు నీరు అందకపోవడం దారుణమని రైతు సేవాసమితి కడప జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు ఏవి.రమణ, కొవ్వూరు మస్తాన్ రావు, సమితి కడప నియోజకవర్గ అధ్యక్షుడు బలిజపల్లె శ్రీనివాసులు అన్నారు. ఈరోజు కడపలో వారు మాట్లాడుతూ ఈ 22 సంవత్సరాల కాలంలో రాష్ట్రాన్ని పాలించిన పాలకులు, ప్రాజెక్టు నిర్వహణ బాధ్యతలు చూస్తున్న అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రాజెక్టు నుండిఆయకట్టు రైతుకు నీరు వెళ్లే తవ్విన పంట కాలువలు కూడా పూడ్చిచేయడం జరిగిందని ఈ పరిస్థితి నుండి ప్రాజెక్టు పరిధిలోనే ప్రతి ఆయకట్టు రైతుకు నీరు అందించే విధంగా పంట , పిల్లకాలువలు తవ్వి రైతుకు నీరు అందించాలని అలాగే ప్రాజెక్టుకు అనుబంధంగా ఉన్న చెరువులకు ప్రాజెక్టు నుండి నీరు అందించేందుకు శాశ్వత జీవో తీసుకొచ్చి కాలవలకు స్లూయిస్ ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం చెరువులకు నీరు అందజేయాలనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ కడప జిల్లా రైతు సేవా సమితి ఆధ్వర్యంలో అక్టోబర్ 1వ తేదీ నుండి దువ్వూరు మండలం చల్ల బసాయిపల్లె గ్రామం వద్ద ఉన్న %ంతీ% 1ప్రాజెక్టు నుండి జరిగే గ్రామబాట కార్యక్రమంలో రైతులు, రైతు శ్రేయోభిలాషులు ,ప్రజాసంఘాలు పాల్గొని గ్రామ బాటను జయప్రదం చేయాలని కోరారు.



## శ్రీ కోదండరాముల స్వామి దేవస్థానంలో శ్రీ నరసింహా అవతారం

బద్వేలు ఉదయం ప్రతినిధి

కడప జిల్లా బద్వేల్ పట్టణంలో శ్రీ కోదండరాముల స్వామి దేవస్థానంలో ఏడవ రోజు ఆదివారం శ్రీ నరసింహావతరము అలంకారము. రాత్రి భక్తులు భారీ స్థాయిలో వచ్చి స్వామివారి దర్శనం చేసుకొని కాయ కర్పూరం సమర్పించారు

# న్యూయార్క్‌ను మరిపించే నగరం కడతా

నాకు సంబంధం ఉంది. మీ తాతల నాటి ఆస్తులు గుంజుకునే ఆలోచన నాకు లేదు. బాధితులకు పూర్తిగా న్యాయం చేసిన తర్వాతే భూములు తీసుకుని ముందుకు వెళ్తాం. డిసెంబర్‌లో యంగ్ ఇండియా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ప్రారంభించుకోబోతున్నాం. ఫ్యూచర్‌సిటీ అభివృద్ధి పనులను ఇక్కడి నుంచే పర్యవేక్షిస్తాం. ఇకపై సచివాలయంలో కాకుండా ఫ్యూచర్‌సిటీ ఆఫీసులో కూర్చుంటా. నెలకు మూడుసార్లు ఇక్కడే ఉంటా. ఏ అభివృద్ధి కార్యక్రమమైనా ఇకపై ఇక్కడి నుంచే చేపడుతా. నాతోపాటు ఉపముఖ్య మంత్రి భట్టి కూడా నెలకు నాలుగుసార్లు ఇక్కడికి వస్తారు. ఆయన కూడా తన కార్యకలాపాలను ఇక్కడి నుంచే కొనసాగిస్తారు. సింగరేణి సంస్థ కోసం 10 ఎకరాలు కేటా యించి, 2026 డిసెంబర్‌లోగా ఆఫీసును ప్రారంభించాల్సిందిగా కోరుతున్నా. ఫ్యూచర్‌సిటీలో ఓవర్‌హెడ్ విద్యుత్ లైన్లు కూడా తొలగించి, యూజీ కేబుల్స్ వేయబోతున్నాం. ఈ ఫ్యూచర్‌సిటీలో ఫార్చ్యూన్ 500 జాబితాలోని కంపెనీలు ఉండాలని కోరుకుంటున్నా. ఇప్పటివరకు నగరంలో 85 వరకే ఉన్నాయి. రాబోయే పదేళ్లలో ప్రతి కంపెనీ ఇక్కడ పెట్టుబడి పెట్టే విధంగా తీర్చిదిద్దుతున్నాం'అని వివరించారు.

**భావితరాల కోసమే మా తపన**

భావితరాల బంగారు భవిష్యత్తు కోసమే తమ ప్రభుత్వం కష్టపడుతోందని సీఎం రేవంత్ తెలిపారు. 'ఈరోజు కూడా భారీ వర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ తెలిపింది. కానీ మంచి సంకల్పంతో చేపట్టిన నవ్య.. భవ్య.. భారత్ ఫ్యూచర్ సిటీకి శంకుస్థాపన కోసం వరుణుడ కూడా సహకరించాడు. రేవంత్‌రెడ్డికి భూములున్నాయని చెప్తున్నారు. ఆయన కోస మే నగరం కడుతున్నారని ఆరోపిస్తున్నారు. నాకు భూమి ఉంటే భూమి మీదే ఉంటుంది. రహస్యంగా దాచుకోవడానికి నా దగ్గరేమీ లేదు. నేను నాగురించో.. నా సహచర మంత్రుల గురించో ఆలోచన చేయడం లేదు. మేమంతా రేపటి తరాల కోసమే ఆలోచన చేస్తున్నాం'అని సీఎం పేర్కొన్నారు.

**న్యూయార్క్‌లో ఉన్నవాళ్లు చెప్పుకునేలా చేస్తా**

'కుతుబ్‌షాహీలు, నిజాంలు పునాదులు వేసిన హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాలు నేడు ఎంతో అభివృద్ధి చెందాయి. నాడు చంద్రబాబు, వైఎస్సార్ మాకెందుకు అనుకుని ఉంటే..ఇవాళ హైటెక్‌సిటీ, ఔటర్‌రింగ్‌రోడ్డు, శంషాబాద్ ఎయిర్‌పోర్టు వచ్చేవి కాదు. నాటి నాయకుల ఆలోచన వల్లే ఫార్మా, ఐటీ రంగంలో ప్రపంచంతో పోటీపడుతున్నాం. సిలికాన్ వ్యాలీలో మన పిల్లలు గొప్ప స్థానాల్లో ఉన్నారు. గతకాలపు నేతల నుంచి మంచిని నేర్చుకుని భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలి. భవిష్యత్తు తరాల కోసమే భారత్ ఫ్యూచర్ సిటీ. న్యూయార్క్, టోక్యో, సింగపూర్, దుబాయ్ తరహాలో ఫ్యూచర్‌సిటీ గురించి గొప్పగా చెప్పుకునేలా తీర్చిదిద్దుతాం. నాకు పదేళ్లు అవకాశం ఇవ్వండి. న్యూయార్క్‌లో ఉన్నవాళ్లు కూడా ఫ్యూచర్ సిటీ గురించి చెప్పుకునేలా అభివృద్ధి చేస్తాం'అని సీఎం తెలిపారు.



గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

**చెన్నై, బెంగళూరుకు బుల్లెట్ రైళ్లు.. బందర్‌కు రోడ్డు**

ఫ్యూచర్‌సిటీకి తాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, ఇతర నగరాలకు రవాణా సౌకర్యం, అంతర్జాతీయ విమానాశ్ర యం వంటి మౌలిక సదుపాయాలు ఉన్నాయని సీఎం తెలిపారు. 'ఫ్యూచర్ సిటీ నుంచి శ్రీశైలం వరకు 100 మీటర్ల రోడ్డు వేస్తున్నాం. ఇటు ఫ్యూచర్ సిటీ నుంచి బెంగళూరు వరకు రోడ్డు, బుల్లెట్ ట్రైన్ మంజూరు చేయించుకున్నాం. దక్షిణ భారతదేశంలో నౌకాశ్రయం లేని రాష్ట్రం తెలంగాణ మాత్ర మే. ఈ కొరతను తీర్చేందుకు మచిలీపట్నం వరకు రోడ్డు వేస్తున్నాం. ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా చెన్నై వరకు బుల్లెట్ ట్రైన్‌కు కేంద్రం అనుమతించింది'అని చెప్పారు. రైతులు నాయకుల ఉచ్చులో చిక్కుకుని నష్టపోవద్దని సూచించారు. బాధిత రైతులతో మాట్లాడి సమస్య లేకుండా చూడాలని కలెక్టర్, టీజీఐఐసీ అధికారులను ఆదేశించారు. 'అందరికీ న్యాయం చేస్తా. కోర్టు బయట కూర్చొని నష్టాన్ని పూడ్చుకుందాం'అని సూచించారు.

**భవిష్యత్తు అంతా ఇక్కడే**

దేశ భవిష్యత్తు అంతా ఫ్యూచర్ సిటీ చుట్టే తిరుగుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. దేశంలో ఏ నగరానికి లేని రేడియల్ రోడ్లు, సర్వీసు రోడ్లు, మెట్రో సౌకర్యం దీనికి ఉన్నాయని చెప్పారు. భవిష్యత్తులో ఈ సిటీ ప్రపంచానికే తలమానికం అవుతుందన్నారు. ఈ ప్రాంత వాసులకు అత్యాధునిక వైద్యశాలలు, కాలేజీలు, వర్సిటీలు, పరిశ్రమలు అందుబాటులోకి రాబోతున్నాయని తెలిపారు. సింగరేణి గ్లోబల్ కార్పొరేషన్ ఆఫీసు నిర్మాణాన్ని ఏడాదిలోపే పూర్తి చేస్తామని వెల్లడించారు. కొత్త యుగానికి కొత్త బాటలు వేయాలనే ఆలోచనతో ప్రణాళికాబద్ధమైన ఫ్యూచర్‌సిటీకి శంకుస్థాపన చేసినట్లు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. చండీగఢ్ కంటే పది రెట్లు భిన్నంగా ఫ్యూచర్‌సిటీ రాబోతోందని చెప్పారు. సిటీ నిర్మాణం, అభివృద్ధిలో ప్రతి ఒక్కరికి భాగస్వామ్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

# ఆల్మట్టి ప్రాజెక్టు ఎత్తును ఆపుతావా?

నాగర్‌కర్నూల్: కృష్ణానదిపై ఉన్న ఆల్మట్టి ప్రాజెక్టు ఎత్తు పెంచేందుకు కర్ణాటక ప్రభుత్వం కుట్ర చేస్తోందని, నల్లమల పులిగా చెప్పుకునే సీఎం రేవంత్‌రెడ్డికి దమ్ముంటే ఆల్మట్టి పనులు ఆపాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేటలో బీఆర్ఎస్ రోడ్‌షో నిర్వహించిన అనంతరం జరిగిన జనగర్జన బహిరంగసభలో మాట్లాడారు. ఆల్మట్టి నిర్మాణంపై ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నాటి నుంచే పోరాటం సాగిందన్నారు. ఇప్పుడు కర్ణాటక ప్రభుత్వం రూ.70వేల కోట్లతో ఆల్మట్టి ఎత్తును 5 మీటర్లు పెంచేందుకు నిర్ణయం తీసుకుందని చెప్పారు. ఇదే జరిగితే కృష్ణానది నుంచి పాలమూరుకు ఒక్క చుక్కనీరు కూడా రాదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డికి దమ్ముంటే కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఒప్పించి పనులు ఆపాలని కోరారు. నల్లమల పులిగా గర్జిస్తారా? లేక పిల్లిలా ఇంట్లో కూర్చుంటారా? సీఎం రేవంత్ తేల్చుకోవాలన్నారు. అప్పుడే ఆయన నల్లమల పులో లేక నక్కో తేలుతుందని చెప్పారు. రాహుల్‌గాంధీ తనను సీఎం పదవి నుంచి ఎప్పుడు తీసేస్తాడోనన్న భయంతో రేవంత్ గడుపుతున్నారన్నారు. కేసీఆర్‌కు పేరొస్తదనే పాలమూరు ముట్టుకోవడం లేదు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పాలమూరు%-%రంగారెడ్డి ప్రాజెక్టు కింద చేపట్టిన నార్లాపూర్, ఏదుల, వట్టెం, కర్వెన, ఉద్దండాపూర్ రిజర్వాయర్లు పూర్తయ్యాయని కేటీఆర్ చెప్పారు. ప్రాజెక్టు పనులు 90 శాతం పూర్తి కాగా, మిగిలిన 10 శాతం పనులను సీఎం రేవంత్ రెండేళ్లు గడిచినా పూర్తి చేయలేకపోయారని విమర్శించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు పేరు వస్తుందనే ఈ ప్రాజెక్టును ముట్టుకోవడం లేదన్నారు.



**చరిత్రలో ఏ సీఎం ఇంత హీనంగా మాట్లాడలేదు**

గతంలో ఎన్టీఆర్, చంద్రబాబు, వైఎస్సార్, రోశయ్య, కిరణ్‌కుమార్‌రెడ్డి, కేసీఆర్ వంటి నాయకులు ముఖ్యమంత్రులుగా పనిచేసినా ఏనాడూ సీఎం రేవంత్ తరహాలో హీనంగా మాట్లాడలేదని కేటీఆర్ చెప్పారు. గుడ్లతో గోటీలాడుతా.. పేగులు తీసి మెడలో వేసుకుంటానంటూ గలీజు మాటలు మాట్లాడుతున్నాడని దుయ్యబట్టారు. రాష్ట్రం దివాలా తీసిందని, కేన్సర్ పేషెంట్‌లా ఉందంటూ, తనను కోసినా రూపాయి రాదంటూ మాట్లాడటం ఆయన చిల్లర బుద్ధికి నిదర్శనమన్నారు.స్థానిక ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి

అచ్చంపేటలో ఎమ్మెల్యే ఓడినా కేసీఆర్ గెలుస్తారని ఇక్కడి ప్రజలు అనుకున్నారని, రాష్ట్రమంతా ఇలాగే అనుకునే మోసపోయారని కేటీఆర్ చెప్పారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలన్నారు. గత ఏడాది మంత్రి పొంగులేటి

ఇంట్లో ఈడీ దాడులు చేసి నోట్ల కట్టలు దొరికాయని వార్తలు వచ్చాయని, ఇప్పుడు ఈడీ, మంత్రి ఎవరూ నోరు విప్పడం లేదని చెప్పారు. దీనిని బట్టే కాంగ్రెస్, బీజేపీ రెండూ ఒక్కటేనని తెలుస్తోందన్నారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వం కాదని.. కాంగ్రెస్, బీజేపీ జాయింట్ వెంచర్ ప్రభుత్వమని వ్యాఖ్యానించారు. సభలో ఎమ్మెల్సీలు చల్లా వెంకట్రామిరెడ్డి నవీన్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే విజయుడు, మాజీ మంత్రులు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్దన్‌రెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, ఆల వెంకటేశ్వరరెడ్డి, జైపాల్‌యాదవ్, పట్నం నరేందర్‌రెడ్డితోపాటు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.



# ఆసియా కప్ ట్రోఫీని తీసుకునేందుకు నిరాకరించిన భారత్

ఇంటర్నెట్ డెస్క్: ఆసియా కప్ ఫైనల్ లో దాయాది జట్టు పాకిస్థాన్‌పై భారత్ మరుపురాని విజయం సాధించింది. 41 ఏళ్ల ఆసియా కప్ టోర్నీ చరిత్రలోనే తొలిసారి ఫైనల్‌లో తలపడ్డ ఇరుజట్లలో.. టీమ్‌ఇండియాదే ఆధిపత్యం. నరాలు తెగే ఉత్కంఠ పోరులో.. భారత్ 5 వికెట్ల తేడాతో గెలిచింది. తిలక్ వర్మ (69లి) అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. దీంతో భారత్ ఖాతాలో తొమ్మిదో ఆసియా కప్ టైటిల్ చేరింది. అయితే మ్యాచ్ అనంతరం భారత జట్టు షాకింగ్ నిర్ణయం తీసుకుంది. ట్రోఫీని తీసుకునేందుకు భారత ఆటగాళ్లు నిరాకరించారు. పాక్ మంత్రి, ఆసియా క్రికెట్ కౌన్సిల్ అధ్యక్షుడిగా ఉన్న మోసిన్ నఖ్వీ చేతుల మీదుగా ఇస్తుండడమే ఇందుకు కారణం. ట్రోఫీ, మెడల్స్ తీసుకోకుండానే టీమ్‌ఇండియా ఆటగాళ్లు డగౌట్‌కు చేరుకున్నారు. భారత్ ట్రోఫీని నిరాకరించినట్లు ప్రెసెంటేటర్ ప్రకటించారు. ఈ నిర్ణయంతో గ్రౌండ్‌కు తీసుకొచ్చిన ట్రోఫీని వెనక్కి తీసుకెళ్లారు. భారత ఆటగాళ్లు ట్రోఫీ లేకుండానే ఆనందంతో పరవశించారు. ఇక ట్రోఫీ గెలిచిన భారత్‌కు రూ. 21 కోట్ల ప్రైజ్ మనీ దక్కింది. ఆటగాళ్లు, సిబ్బందికి ఈ డబ్బులు దక్కనున్నాయి.

ట్రోఫీని గ్రౌండ్ నుంచి వెనక్కి తీసుకెళుతున్న సిబ్బంది

ఈ విజయంతో దేశమొత్తం సంబరాల్లో మునిగి ఉంటుందని సూర్య పేర్కొన్నారు. ఆసియా కప్ ఫైనల్ అనంతరం నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో సూర్యకుమార్ యాదవ్, అభిషేక్ శర్మ పాల్గొన్నారు. విలేకరులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. ఈ విజయం దేశ ప్రజల ముఖాల్లో చిరునవ్వులు చిందించి ఉంటుందని సూర్య అన్నాడు. ట్రోఫీని తీసుకోకపోవడంపై స్పందిస్తూ.. తన కెరీర్‌లో ఒక విజేత జట్టు ట్రోఫీని నిరాకరించడం బహుశ ఇదే తొలిసారి కావచ్చన్నాడు. అయితే ట్రోఫీ తీసుకునేందుకు తాము అర్హులమే అయినప్పటికీ తిరస్కరించినట్లు చెప్పాడు. ఇక కరచాలనం వివాదం, ట్రోఫీ తీసుకోకపోవడానికి కారణాలపై పాక్ జర్నలిస్టు అడిగిన సమాధానాలను సూర్య దాటవేశాడు. మ్యాచ్ అనంతరం ప్రెసెంటేషన్ కార్యక్రమంలోనూ సూర్యకుమార్ యాదవ్ మాట్లాడలేదు.

యుద్ధభూమిలోనూ.. మైదానంలోనూ ఒకటే ఫలితం: ప్రధాని మోదీ

పహల్గాం ఉగ్రదాడి.. 'ఆపరేషన్ సిందూర్' అనంతరం ఆసియా కప్ జరగడంతో తీవ్రమైన బజ్ ఉంటుందని అనుకున్నప్పటికీ 'బాయ్‌కాట్' ట్రెండింగ్‌తో భారత్, పాక్ తొలి మ్యాచ్ వెలవెలబోయింది. తొలి మ్యాచ్‌లో పాక్‌పై భారత్ గెలిచిన అనంతరం ఆ జట్టు క్రికెటర్లకు భారత ఆటగాళ్లు షేక్ హ్యాండ్ ఇవ్వకపోవడంతో వివాదం చెలరేగింది. మ్యాచ్ అనంతరం కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ప్రెస్‌కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ.. పహల్గాం ఉగ్రదాడి బాధితులతోపాటు సైన్యానికి ఈ విజయం అంకితం చేస్తున్నట్లు ప్రకటన చేయడంతో పాక్‌కు గాయంపై కారం పోసినంత పనైంది. అనంతరం సూపర్-4లో మ్యాచ్‌లో పాక్ ఆటగాడు హారిస్ రవూఫ్ 'ఆపరేషన్ సిందూర్'కు సంబంధించి వెకిలి చేష్టలతో భారత్‌ను కవ్వించాడు. అయితే చచ్చీచెడి పాక్ ఫైనల్ చేరడంతో.. ఇక చిరకాల ప్రత్యర్థుల మ్యాచ్‌కు మళ్లీ క్రేజ్ వచ్చింది. దీంతో ఫైనల్ మ్యాచ్‌కు స్టేడియం నిండిపోయింది. ఇక భారత్ ఫైనల్‌లో గెలిస్తే ఆ దేశం నుంచి ట్రోఫీతీసుకోవడానికి భారత్ నిరాకరించవచ్చనే వార్తలు వచ్చాయి.

# భారత్‌కు విజయ 'తిలకం'



దుబాయ్: ఆసియా కప్ టి20 టోర్నీలో భారత్ విజేతగా నిలిచింది. ఓవరాల్‌గా టోర్నీ చరిత్రలో 9వ సారి టైటిల్‌ను సొంతం చేసుకుంది. ఆదివారం హోరాహోరీగా సాగిన ఫైనల్లో భారత్ 5 వికెట్ల తేడాతో పాకిస్తాన్‌ను చిత్తు చేసింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన పాకిస్తాన్ 19.1 ఓవర్లలో 146 పరుగులకే ఆలౌటైంది. సాహిబ్‌జాదా ఫర్హాన్ (38 బంతుల్లో 57బీ 5 ఫోర్లు, 3 సిక్స్‌లు) అర్ధ సెంచరీ సాధించగా, ఫఖర్ జమాన్ (35 బంతుల్లో 46బీ 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) రాణించాడు. వీరిద్దరు తొలి వికెట్‌కు 58 బంతుల్లో 84 పరుగులు జోడించారు. పాక్ కేవలం 33 పరుగులకే చివరి 9 వికెట్లు కోల్పోయింది. భారత బౌలర్లలో కుల్దీప్ యాదవ్ (4/30) ఆకట్టుకోగా... బుమ్రా, అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తి తలా 2 వికెట్లు తీశారు.

అనంతరం భారత్ 19.4 ఓవర్లలో 5 వికెట్లకు 150 పరుగులు చేసి గెలిచింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' తిలక్ వర్మ (53 బంతుల్లో 69 నాటౌట్‌బీ 3 ఫోర్లు, 4 సిక్స్‌లు) అజేయ అర్ధ సెంచరీ సాధించగా... శివమ్ దూబే (22 బంతుల్లో 33బీ 2 ఫోర్లు, 2 సిక్స్‌లు), సంజు సామ్సన్ (21 బంతుల్లో 24బీ 2 ఫోర్లు, 1 సిక్స్) అండగా నిలిచి విజయంలో కీలక పాత్ర పోషించారు.

**రాణించిన ఓపెనర్లు...**

భారత్‌తో ఆడిన సూపర్%-%4 మ్యాచ్ తరహాలోనే ఈసారి కూడా పాక్ ఇన్నింగ్స్ జోరుగా మొదలైంది. ఓపెనర్లు ఫర్హాన్, ఫఖర్ పదునైన షాట్లతో సరైన పునాది వేశారు. ముఖ్యంగా ఫర్హాన్ దూకుడు ప్రదర్శిస్తూ బుమ్రా ఓవర్లో ఫోర్, సిక్స్ కొట్టాడు. పవర్‌ప్లేలో 45 పరుగులు చేసిన జట్టు... తర్వాతి 4 ఓవర్లలో 42 పరుగులు రాబట్టడంతో 10 ఓవర్లు ముగిసేసరికి స్కోరు 87 పరుగులకు చేరింది.

గత మ్యాచ్‌లో భారత్‌పై పాక్ తొలి 10 ఓవర్లలో వికెట్ నష్టానికి 91 పరుగులు సాధించింది. 35 బంతుల్లోనే అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్న ఫర్హాన్‌ను వరుణ్‌ను అవుట్ చేయడంతో పాక్ తొలి వికెట్ కోల్పోయింది. మూడో స్థానంలో వచ్చిన సయీమ్ అయూబ్ (14) ఈసారి రెండంకెల స్కోరు చేయగలిగాడు. 12.4 ఓవర్లలో జట్టు స్కోరు 113/1 వద్ద నిలిచింది. ఈ దశలో మరో 44 బంతులు మిగిలి ఉండగా పాక్ భారీ స్కోరు సాధించడం ఖాయమనిపించింది.

అయితే భారత బౌలర్లు చెలరేగడంతో పరిస్థితి ఒక్కసారిగా మారిపోయింది. పాక్ బ్యాటర్లు ఎవరూ కనీసం క్రీజ్‌లో నిలవలేక చెత్త షాట్లతో వరుసగా వికెట్లు సమర్పించుకున్నారు. వరుసగా నాలుగు ఓవర్లలో ఒక్కో వికెట్ చొప్పున అయూబ్, హారిస్ (0), ఫఖర్, తలత్ (1) వెనుదిరిగారు. ఆ తర్వాత ఒకే ఓవర్లో మూడు వికెట్లతో కుల్దీప్ పాక్ పని పట్టాడు. అతడిని ఎదుర్కోలేక సల్మాన్ (8), అఫ్రిది (0), ఫహీమ్ (0) అవుటయ్యారు. మిగిలిన రెండు వికెట్లు తీసేందుకు భారత్‌కు ఎక్కువ సమయం పట్టలేదు. 39 బంతుల వ్యవధిలో పాక్ చివరి 9 వికెట్లు చేజార్చుకుంది!

**కీలక భాగస్వామ్యాలు...**

ఛేదనలో భారత్ ఆరంభంలో తడబడింది. అద్భుత ఫామ్‌లో ఉన్న అభిషేక్ శర్మ (5)ను నిలువరిచడంలో పాక్ సఫలం కాగా... కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (1), శుబ్‌మన్ గిల్ (12) కూడా విఫలమయ్యారు. దాంతో స్కోరు 20/3కి చేరింది. ఈ దశలో తిలక్, సామ్సన్ కలిసి జట్టును ఆదుకున్నారు. వీరిద్దరు చక్కటి షాట్లతో ఇన్నింగ్స్‌ను నడిపించారు.

నాలుగో వికెట్‌కు 50 బంతుల్లో 57 పరుగులు జత చేసిన అనంతరం సామ్సన్ వెనుదిరిగాడు. అయితే తిలక్, దూబే భాగస్వామ్యంలో జట్టు గెలుపు దిశగా పయనించింది. వీరిద్దరు 40 బంతుల్లోనే 60 పరుగులు జోడించడంతో జట్టు విజయం దాదాపుగా ఖాయమైంది. విజయానికి 10 పరుగుల దూరంలో దూబే అవుటైనా... తిలక్, రింకూ సింగ్ (4 నాటౌట్) కలిసి మ్యాచ్‌ను ముగించారు.

తిలక్ వర్మ
పరుగులు 69
బంతులు 53
1%ఇ 27
2 ఇ 3
4 ఇ 3
6 ఇ 4
స్ట్రయిక్‌రేట్ 130.18

బుమ్రా అలా...

భారత్‌తో గత మ్యాచ్‌లో పాక్ బౌలర్ రవూఫ్ యుద్ధంలో భారత విమానాలు నేలకూలినట్లుగా సైగలు చేస్తూ తమ దుర్బుద్ధిని ప్రదర్శించాడు. దీనిపై అతనికి ఐసీసీ జరిమానా కూడా విధించింది. ఫైనల్లో చక్కటి బంతితో రవూఫ్‌ను బుమ్రా బౌల్డ్ చేశాడు. వెంటనే బుమ్రా కూడా అదే తరహాలో విమానం నేలను ఢీకొట్టినట్లుగా సైగ చేస్తూ రవూఫ్‌ను సాగనంపడంతో స్టేడియం హోరెత్తిపోయింది.

**ట్రోఫీని స్వీకరించని భారత జట్టు**

దుబాయ్: ఆసియా కప్ ఫైనల్ తర్వాత అనూహ్యం చోటు చేసుకుంది. మ్యాచ్ ముగిసి గంట సమయం దాటినా బహుమతి ప్రదానోత్సవం జరగలేదు. దాంతో ఏం జరిగిందనే అంశంపై చర్చ మొదలైంది. భారత జట్టు విజేత ట్రోఫీని స్వీకరించే విషయంలో వివాదం నెలకొనడమే అందుకు కారణమని తేలింది.

ఆసియా క్రికెట్ కౌన్సిల్ అధ్యక్షుడు, పాకిస్తాన్ క్రికెట్ బోర్డు చైర్మన్ అయిన మొహసిన్ నఖ్వీ చేతుల మీదుగా కప్‌ను అందుకునేది లేదని టీమిండియా స్పష్టం చేసింది. చివరకు నఖ్వీ నుంచి మాత్రమే కాదు...తాము అసలు ట్రోఫీని తీసుకునేది లేదని సమాచారం ఇచ్చింది. దాంతో నిర్వాహకులు ట్రోఫీ ప్రదానోత్సవం లేకుండానే కార్యక్రమాన్ని ముగించారు. తిలక్, దూబే, అభిషేక్ మాత్రం తమ వ్యక్తిగత బహుమతులు అందుకున్నారు.

'క్రీడా మైదానంలో ఆపరేషన్ సిందూర్... ఫలితం మాత్రం ఒక్కటే... భారత్ విజయమే... మన క్రికెటర్లకుఅభినందనలు'. %-%నరేంద్ర మోదీ, భారత ప్రధాని

**స్కోరు వివరాలు**

పాకిస్తాన్ ఇన్నింగ్స్: ఫర్హాన్ (సి) తిలక్ వర్మ (బి) వరుణ్ 57బీ ఫఖర్ (సి) కుల్దీప్ (బి) వరుణ్ 46బీ అయూబ్ (సి) బుమ్రా (బి) కుల్దీప్ 14బీ హారిస్ (సి) రింకూ (బి) అక్షర్ 0బీ సల్మాన్ (సి) సామ్సన్ (బి) కుల్దీప్ 8బీ తలత్ (సి) సామ్సన్ (బి) అక్షర్ 1బీ నవాజ్ (సి) రింకూ (బి) బుమ్రా 6బీ అఫ్రిది (ఎల్బీ) (బి) కుల్దీప్ 0బీ ఫహీమ్ (సి) తిలక్ వర్మ (బి) కుల్దీప్ 0బీ రవూఫ్ (బి) బుమ్రా 6బీ అబ్రార్ అహ్మద్ (నాటౌట్) 1బీ ఎక్స్‌ట్రాలు 7బీ మొత్తం (19.1 ఓవర్లలో ఆలౌట్) 146. వికెట్ల పతనం: 1%-84, 2-113, 3-114, 4-126, 5-131, 6-133, 7-134, 8-134, 9-141, 10-%146. బౌలింగ్: శివమ్ దూబే 3%-0-23-%0, బుమ్రా 3.1%-0-25-%2, వరుణ్ చక్రవర్తి 4%-0-30-%2, అక్షర్ పటేల్ 4%-0-26-%2, కుల్దీప్ యాదవ్ 4%-0-30-%4, తిలక్ వర్మ 1%-0-9-0.

భారత్ ఇన్నింగ్స్:

అభిషేక్ శర్మ (సి) రవూఫ్ (బి) ఫహీమ్ 5బీ గిల్ (సి) రవూఫ్ (బి) ఫహీమ్ 12బీ సూర్యకుమార్ (సి) సల్మాన్ (బి) అఫ్రిది 1బీ తిలక్ వర్మ (నాటౌట్) 69బీ సామ్సన్ (సి) ఫర్హాన్ (బి) అబ్రార్ 24బీ శివమ్ దూబే (సి) అఫ్రిది (బి) ఫహీమ్ 33బీ రింకూ సింగ్ (నాటౌట్) 4బీ ఎక్స్‌ట్రాలు 2బీ మొత్తం (19.4 ఓవర్లలో 5 వికెట్లకు) 150. వికెట్ల పతనం: 1%-7, 2-10, 3-20, 4-77, 5-%137. బౌలింగ్: షాహిన్ అఫ్రిది 4%-0-20-%1, ఫహీమ్ 4%-0-29-%3, నవాజ్ 1%-0-6-%0, రవూఫ్ 3.4%-0-50-%0, అబ్రార్ 4%-0-29-%1, అయూబ్ 3%-0-16-0.




# కర్నూలు జిల్లా 'ప్రగతి' రథసా(వా)రథి ....

# డా॥ అట్టాడ సిరి IAS

## కర్నూలు జిల్లా కలెక్టర్

- ఉన్నత స్థాయి కుటుంబంలో జన్మించారు.
- వినయ విదేయతలు సంస్కారం ఉన్న ఇంట పెరిగారు.
- తల్లి తండ్రుల నుండి అభ్యుదయ భావాలు నైతిక విలువలు పుణికి పుచ్చుకున్నారు.
- బాల్యం నుండి చదువులో చురుకు ధనం.
- అమ్మ మాటపై అచంచల విశ్వాసం.
- వైద్యురాలిగా ఉంటే రోగులకు మాత్రమే సేవ చేయాలి. అదే ఐ.ఎ.ఎస్. అయితే సమాజానికి సేవ చేయాలన్న ఆశయం.
- ముస్సోరిలో శిక్షణ సమయంలో కూడ ప్రతిభా పాటవాలు చాటుకున్నారు.
- ఏ స్థాయిలో విధుల నిర్వహించిన ఉన్నతాధికారులచే ప్రశంసలు లభిస్తాయి.
- మహిళలంతా ఉన్నత విద్యలు అభ్యసించి ఆర్థిక స్వవలంబన సాధించాలన్న మహిళా అభ్యుదయ వాది.
- లక్ష్యసాధనలో నిరంతరం శ్రమిస్తు కృషిచేయాలని యువతకు దశ దిశ నిర్దేశకురాలు.
- పేదల సేవలో నిరంతరం ముందుకు సాగడమే తన జీవిత లక్ష్యంగా ఎంచుకున్న సేవాతత్పరురాలు.

**యం. చంద్రశేఖర్, ఎడిటర్, ఉదయం దినపత్రిక, కర్నూలు.**

**స్వగతం :**
**పూర్తిపేరు : డా॥ అట్టాడ సిరి**
**తల్లిదండ్రులు : లక్ష్మణ రావ్, లలిత**
**పుట్టిన స్థలం : భీమిలి**



ఆధునిక అభ్యుదయ భావాలు కలిగి ఉన్న కుటుంబంలో పుట్టి పెరిగిన తాను ఉన్నత లక్ష్యాలు సాధించాలన్న తపన కలిగి ఉన్నతన తల్లిదండ్రుల ఆశయసాధనకై వైద్యకోర్స్‌ను అభ్యసించినప్పటికి మాతృమూర్తి మనసులోని కోరికను కనుగొని గ్రూప్1లో విజయం సాధించి ఐ.ఎ.ఎస్. గా నిలిచి తల్లిదండ్రుల ఆశయం సాధించిన వ్యక్తి ఎవరో కాదు ఎ. సిరి. శక్తి అని నిరూపించుకున్నారు. తాను ఉన్నత శిఖరాలు అధిరోహించేందుకు మార్గదర్శిగా నిలిచి దశా దిశా నిర్దేశం చేసిన తన మాతృమూర్తుల సేవలను ఆమె కొనియాడారు. సివిల్స్ సాధనలో కఠోర శ్రమ సమయపాలన ఎంతో అవసరమని ఆమె తెలిపారు. ప్రజలకు విస్తృత స్థాయిలో సేవలందిస్తూ, ప్రజలు మెచ్చిన అధికారిణిగా మన్ననలు పొందాలన్నదే తమ తల్లి తండ్రుల ఆకాంక్షగా తెల్పారు.

అంతటి ఉదారదత్తులైన తల్లిదండ్రులు ఉజ్వల భవితకు బాటలు వేస్తే ఆ స్వప్న సౌదాలను అమాంతం తమ సొంతం చేసుకోలేని అతివలెవ్వరు ఉండరన్నారు. సరిగ్గా తన విషయంలో అదే జరిగిందని నిరంతరం శ్రమించి సివిల్స్ విజయం సాధించి అందరి చేత శేహబాష్ అంటూ తాను మెప్పు పొందిన నాటి ఆ సంతోషం చెప్పనలవి కానిదన్నారు.

**ఐ.ఎ.ఎస్. అధికారిణిగా అను నిత్యం ప్రజాసేవలో ఉంటూ తానే కర్నూలు జిల్లాకు రెండో మహిళా కలెక్టర్‌గా రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కర్నూలు జిల్లా కలెక్టర్ ఎ. సిరి, ఐ.ఎ.ఎస్ తన జీవిత ప్రస్థానంలోని పలు విశేషాల సమాహారం ఉదయం పాఠకులకు ప్రత్యేకం.**



### నిగర్వి, స్నేహశీలి, ముక్కుసూటితత్వం కలిగిఉన్న కర్నూలు జిల్లా కలెక్టర్ ఎ. సిరి, ఐ.ఎ.ఎస్ జీవిత ప్రస్థానం

**కుటుంబ నేపథ్యం :** ఉన్నత స్థాయి కుటుంబంలో జన్మించారు. తన తండ్రి కూడా కమర్షియల్ టాక్స్ శాఖలో ఉపసంచాలకులుగా పని చేసి పదవి విరమణ పొందారు. తండ్రిపేరు లక్ష్మణ్‌రావ్, తన మాతృమూర్తి లలిత ఈమె అభ్యుదయ, సాంప్రదాయ వాది. కుటుంబంలో ప్రగతికి నిరంతరం శ్రమించే వ్యక్తి కాదు శక్తి. లక్ష్మణ్‌రావ్ లలిత దంపతులకు ఇరువురు సంతానం. అందులో పెద్దవారు భార్గవ బిజినెస్ మ్యాన్‌గా బెంగుళూరులో ఉంటున్నారు. రెండవ వారు మన కర్నూలు కలెక్టర్ ఎ. సిరి, ఐ.ఎ.ఎస్

**కుటుంబం :** ఇరువురు సంతానం కె. కార్తికేయ, ఇంటర్ మరియు రెండవ వారు కె. అఖిల్ అనురాగ్, 8వ తరగతి చదువుతున్నారు. భర్తపేరు కె. సురేష్‌కుమార్ ప్రముఖ మత్తు వైద్య నిపుణులు.

**వివాహం :** ఎం.బిబి.యస్. నాల్గవ సంవత్సరం చదివే సమయంలోనే వివాహమైంది. తను కూడ అదే కళాశాలలో పి.జి. చేసారు. వివాహనికి ముందు మా ఇద్దరికి ఎలాంటి పరిచయం లేదు. మాది ప్రేమ వివాహం కాదు. పెద్దలు కుదిర్చిన వివాహమే.

**రుచి - అభిరుచి :** అమ్మ చేతివంట అంటే ఇప్పటికి ఎంతో ఇష్టం.



**బాధ :** ఎందులోనూ లోటు లేని కుటుంబంలో జన్మించడర వల్ల ఏ రోజు కూడ బాధ అన్నది నా జోలికి రాలేదు.

ఆనందించ తగ్గ సంఘటనలు : ఉత్తమ భావాలు కలిగి ఉన్న తల్లిదండ్రులను నాకు ఆ భగవంతుడు అనుగ్రహించడం, మంచి భర్త లభించడం, మాతృత్వం కలిగిన సంఘటనలు నాకు ఎంతో ఆనందాన్ని ఇచ్చాయి.

**స్ఫూర్తి, ఆదర్శం :** ఇంకెవరు నా మాతృమూర్తి లలిత, తండ్రి లక్ష్మణరావులే. వారు వాణిజ్య పన్నుల శాఖలో పని చేసిన ఉన్నతాధికారి.

**విద్యాభ్యాసం :** ఎలిమెంటరి నుండి, ఎం.బీబీ.యస్ వరకు విశాఖలో చదువుకున్నానని చదువులో ముందంజలో ఉండేదాన్ని అని అన్నారు తన తండ్రి వాణిజ్య పన్నుల శాఖ అధికారిగా ఉండటం వల్ల తాను భీమిలిలో జన్మించినప్పటికి విశాఖలోనే తన విద్యాభ్యాసం కొనసాగిందన్నారు.

**ఐ.ఎ.ఎస్. శిక్షణా విశేషాలు :** 2015 వ బ్యాచ్‌కు చెందిన తాను ముస్సోరిలోని లాల్‌బహుదూర్ శాస్త్రి నేషనల్ అడ్మిన్‌స్ట్రేటివ్ అకాడమిలో శిక్షణ పొందామని అన్ని విభాగాలలో సంపూర్ణంగా శిక్షణ ఇచ్చారు. ఇవి కాక పాలన పరంగా కూడ పలు ప్రాంతములలో శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. శిక్షణలో కూడ తాను పలువురి అధికారులతో ప్రశంసలు లభించిన విషయం నన్ను ఎంతో ఆనందానికి గురి చేసిందన్నారు.

**ప్రజా సేవలో :** ప్రజాసేవలో నిత్యం సంసిద్ధంగా ఉంటామని పలు శాఖలో పనిచేసిన అనుభవం ఎంతో ఉపయోగపడుతుందని మానవసేవయే మాధవ సేవ అని అన్నారు.

**మాతృమూర్తి ఆశయం :** నన్ను ఐ.ఎ.ఎస్ అధికారిగా చూడాలన్న అమ్మ ఆశయాన్ని నెరవేర్చాను. అది నాకు ఎంతో సంతోషాన్నిచ్చింది.

**మహిళలకు సందేశం:** ఖచ్చితంగా ప్రతి మహిళా ఉన్నత విద్యను అభ్యసించి ఎప్పటికప్పుడు సాంకేతిక నైపుణ్యాలను, వృత్తి పరమైన నైపుణ్యాలను పెంపొందించుకొని వృత్తిలో ముందు ఉండాల్సిన ఆవశ్యకత ఎంతైన ఉందన్నారు. స్వయం ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవాలని వీటితో పాటు జాతీయ బ్యాంకులలో మహిళా ఆర్థిక ప్రగతికి ఉన్న పథకాలలో కూడ లబ్ది పొందేలా ఉండాలన్నారు. ఏ మహిళ కూడా ఎప్పుడైన ఎక్కడయిన ఏదైన ఆపద వాటిల్లితే పోలీస్ సహాయం పొందాలన్నారు. అంతేగాక మహిళా అధికారిణిగా మహిళలు ఎదుర్కొనే సమస్యల దిశగా పయనిస్తూ వాటిని పరిష్కరిస్తామన్నారు.

**హాబి :** పుస్తకాలు చదవడం అలాగే రోండా బైర్నె వ్రాసిన "ది సిక్రేట్ " పుస్తకం తనకు ఎంతో బాగా నచ్చిందన్నారు.

**ఆనందం పొందడం :** ఈర్ష్య, అసూయ, ద్వేషం, అహంకారం లాంటి వాటిని మన దరికి కాకుండా మనం సంతోషంగా ఉంటూ ఇతరులను సంతోషంగా ఉండేలా చేయడంలోనే నిజమైన ఆనందం ఉంటున్నదన్నదే తన నమ్మకం అన్నారు.

**కలెక్టర్‌గా లక్ష్యం :** కర్నూలు జిల్లా కలెక్టర్‌కా ప్రభుత్వ పరంగా పేదలకు అందాల్సిద పథకాలు అర్హులకు అందేలా చేయడం, విద్యా వైద్య రంగాలలో కర్నూలు జిల్లాను ముందంజలో ఉంచడమే కాక రైతాంగానికి అవసరమైన సాగు నీరును నిల్వ ఉంచేలా ప్రాజెక్టుల ఏర్పాటుకు ప్రభుత్వానికి నివేదికలు పంపి వాటిని సాధించి కర్నూలు జిల్లాను సస్యశ్యామలం చేసే రైతులలో ఆనందం నింపడం. వీటితో పాటు స్వచ్ఛమైన త్రాగునీరు జిల్లా వాసులకు అందెలా చేయడం, ప్రభుత్వ ఆదరణతో కర్నూలు జిల్లాను పారిశ్రామిక రంగంలో మొదటి స్థానంలో నిలిచేలా చేసి యువతకు ఉద్యోగ ఉపాధి రంగాలలో అవకాశం కల్పించడమే నా ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామన్నారు.

**యువతకు :** యువత ధైర్యంగా ముందడుగు వేస్తూ చిన్నపాటి సమస్యలకు రోధిస్తూ మానసిక వేదనకు గురి కాకుండ ఆయా సమస్యలను పరిష్కరించుకొని నిత్యం నవ్వుతూ ఉంటే మన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించే సత్తా మనలో ఉంటుందన్న విషయం యువత గ్రహించాలి. యువత పెడదారులలో వెళ్ళి జీవితాలు నాశనం కాకుండ చూసుకోవలసిన బాధ్యత వారిదే అని అన్నారు. జీవితంలో ప్రతి సవాలును సంక్షోబాన్ని ధైర్యంగా ఎదుర్కోవాలి. అనవసరంగా ఒత్తిడికి గురి కాకుండ తమ జీవిత ఆశయాలు సాధించే లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని వాటిని సాధించుకొనే దిశలో వెళ్ళాలి. ఎలాంటి మానసిక ఒత్తిడికి గురి కాకుండ యువత వాటిని సవాలుగా తీసుకొని పోరాడితే తమ ఆశయ సాధన కొనసాగించడం పెద్ద సమస్య కాదన్నారు. యువత రోజు రోజుకు ఉన్నతంగా మార్పు చెందుతున్న టెక్నాలజిని అకళింపు చేసుకోవటంలో నిష్ణాతులైతే, వారి జీవితం ఎంతో బాగుండి వారి తల్లితండ్రులు సంతోషంగా ఉంటారని ఇలాంటి వాటిని అనుసరించి యువత ఆనందంగా ఉండాలని కర్నూలు **జిల్లా కలెక్టర్ డా॥ ఎ. సిరి. ఐ.ఎ.ఎస్** ఆశిస్తున్నారు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,